# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 58 శుక్రవారం 28-02-2025 | పేజీలు : 12 | వెల-6


## మంగళగిరి శివరాత్రి వేడుకల్లో స్వామివారి రథాన్ని లాగిన నారా లోకేశ్

- భక్తులతో కలిసి స్వామి వారి రథాన్ని లాగిన నారా లోకేశ్
- గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వేడుకలు
- 200 మీటర్ల మేర రథాన్ని లాగిన నారా లోకేశ్



ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో జరిగిన శివరాత్రి వేడుకల్లో భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగారు. గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలను నిర్వహించారు. ఇక్కడ జరిగిన రథోత్సవంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి రథం వద్ద మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ తర్వాత భక్తులతో కలిసి 200 మీటర్ల దూరం రథాన్ని లాగారు. శివరాత్రి వేడుకల్లో భాగంగా మంగళగిరిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవంలో పాల్గొన్నానని లోకేశ్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. భక్తుల శివనామ స్మరణ, అశేష జనసందోహం మధ్య రథాన్ని లాగానని పేర్కొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని తెలిపారు.



## మంత్రి నారా సమక్షంలో స్కిల్‌బీ అవగాహన ఒప్పందం

- స్కిల్‌బీ ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్ కు జర్మన్ భాషలో శిక్షణ
- ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో ఉద్యోగాలు
- బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు



రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్‌బీ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి. ఈ సందరరేగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... జర్మనీలో వ ృద్ధుల సంరక్షణ, ఆసుపత్రుల్లో 3 లక్షల మంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు.

-మిగతా2లో

## చంద్రబాబు నాయుడును కలిసిన పీటీ ఉషా

- 2029లో జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు అవకాశమివ్వాలని కోరిన సీఎం
- క్రీడా విధానం, అథ్లెట్లకు శిక్షణపై చర్చించినట్లు వెల్లడి
- స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రం కోసం మద్దతు కోరినట్లు తెలిపిన చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష సమావేశమయ్యారు. 2029లో ఆంధ్రప్రదేశ్ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని ఆమెను కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వెల్లడించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పీటీ ఉషతో నూతన క్రీడా విధానం, అథ్లెట్లకు శిక్షణపై చర్చించి నట్లు ముఖ్యమంత్రి 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రాన్ని తీసుకురావడంలో పీటీ ఉష సహకారం కోరినట్లు ఆయన పేర్కొన్నారు. అమరావతిలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ అభివ ృద్ధి ప్రణాళికలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు అవకాశాలు కల్పించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

- ఉమ్మడి కృష్ణా?-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నేడు ఎన్నికలు
- ఉండవల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసిన చంద్రబాబు, లోకేశ్
- ఈ ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలోకి మొత్తం 25 మంది అభ్యర్థులు

2లో




## ఎమ్మెల్సీ పోలింగ్ 69.50 శాతం



- పట్టభద్రుల్లో కానరాని ఉత్సాహం
- మధ్యాహ్నానికి తేరుకున్న కూటమి కేడర్
- అప్పటికప్పుడు ఓటర్లను రప్పించిన నేతలు
- ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ
- రాజశేఖర్, వీరరాఘవుల మధ్యేపోటీ
- దొంగ ఓట్లేశారంటూ టీడీపీపై వామపక్షాల ఆరోపణ
- పోలింగ్ కేంద్రాల్లో కలియతిరిగిన కలెక్టర్, ఎస్పీ



-మిగతా 2లో



### తికమక.. మౌనం

కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈఎన్సీలు కొన్ని సందర్భాల్లో తికమక పడ్డారు. కొన్ని ప్రశ్నలకు మౌనం వహించారు. మూడు బ్యారేజీల కాస్ట్ ఎంత? అని ప్రశ్నించగా 9 వేల కోట్లు అని ఈఎన్సీలు సమాధానం చెప్పారు. దీనికి కమిషన్ డాక్యుమెంట్లు చూపుతూ.. కాదు 13 వేల కోట్లని చెప్పింది. జీవో నెంబర్ 28 పై ప్రశ్నించ గా నలుగురు ఈ ఎన్సీలు మౌనం వహించారు. ప్రజల డబ్బులు వృథా అయ్యాయని మీరు భావిస్తున్నారా..? అన్న ప్రశ్నకూ ఎలాంటి సమాధానం రాలేదు.

### నిజాలు చెరపొద్దు

# డాక్యుమెంట్లు దాచొద్దు

### ప్రతిజ్ఞకు న్యాయం చేయండి

### ముగ్గురు కాగ్ సభ్యుల విచారణ

- నలుగురు ఈఎన్సీలను ప్రశ్నించిన కాళేశ్వరం కమిషన్
- అన్నారం, సుందిళ్ల లొకేషన్లను కేసీఆర్, హరీశ్ ఆదేశాల మేరకే మార్చామన్న ఈఎన్సీలు
- బ్యారేజీల్లో నీళ్లు నింపాలని కూడా వాళ్లిద్దరే ఆదేశించారని క్లారిటీ

తెలంగాణ బ్యూరో పల్లె వెలుగు

కాళేశ్వరం కమిషన్ విచారణ జోరందుకుంది. ఇవాళ నలుగురు ఈఎన్సీలను కమిషన్ విచారించింది. నల్లా వెంకటేశ్వర్లు, హరీరాం, మురళీధర్ రావు, నరేందర్‌రెడ్డిని ఒకే వరుసలో కూర్చోబెట్టి క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## ముగిసిన మహా కుంభమేళా,

- పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ
- ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలంటూ భక్తులకు విజ్ఞప్తి
- భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని
- యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారన్న ప్రధాని



# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో స్కిల్‌బీ అవగాహన ఒప్పందం

యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ వల్ల ప్రతి ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహన్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10వేల మందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్‌బీ అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్‌మెంట్ స్టార్టప్‌లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ భాగస్వామ్యంతో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏపీఎస్ఎస్‌డీసీలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఏపీని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఏపీఎస్ఎస్‌డీసీ సీఈఓ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండీ రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.



## మంచి మాట

నువ్వు వెలుగులో వున్నంత కాలం నిన్ను అందరూ అనుసరిస్తారు అదే నువ్వు చీకట్లో వుంటే.. నీ నీడ కూడా నీతో రాదు.

పి.వి.సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

ఉమ్మడి కృషా?–గుంటూరు పట్టభద్రుల స్థానానికి ఈరోజు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ తమ ఓటు వేశారు. ఇక ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే, వీరిలో కేఎస్ లక్ష్మణరావు (పీడీఎఫ్), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (కూటమి) మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

# ఎమ్మెల్సీ పోలింగ్ 69.50 శాతం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా జరిగింది. గోదావరి జిల్లాల్లో ఏ ఎన్నికలు వచ్చినా హడావుడే కనిపిస్తుంది. కాని, ప్రచారంలో కనిపించినంత వేగం పోలింగ్ కేంద్రాలకు వచ్చే సరికి చప్పబడింది. 456 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 3,14,984 మంది ఓటర్లకు 2,18,902 మంది ఓట్లు వేశారు. పోలింగ్ శాతం 69.50గా నమోదైంది. సాధారణ ఎన్నికల మాదిరే ఈ ఎన్నికల్లో ఓటర్లు తొలి రెండు గంటల్లోనే ఓటు హక్కు వినియోగించుకుంటారని అధికారులు భావించారు. దీనికి భిన్నంగా ఓటర్లలో అలాంటి ఉత్సాహం కనిపించలేదు. ఉదయం నుంచి పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. తొలి రెండు గంటల్లో కేవలం 5.77 శాతం మాత్రమే ఓట్లు పోలయ్యా యి. ఆరంభంలోనే అనేక పోలింగ్ కేంద్రాలు ఓటర్లు లేక వెలవెలబోయాయి. ఉదయం 11 గంటల తర్వాత క్రమేపీ పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు రావడం ఆరంభమైంది. ఉమ్మ డి ఉభయ గోదావరి జిల్లాల్లోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఇదే వాతావరణం కనిపించింది. తొలి నాలుగు గంటల్లోనే కేవలం 20 శాతమే నమోదైంది. పోలింగ్ శాతం అతి తక్కువగా ఉండడంతో టీడీపీ వర్గాలు మధ్యాహ్నానికి అప్రమత్తమయ్యాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలు పోలింగ్ కేంద్రా లను సందర్శించారు. స్వేఛగా ఓటు వేయడంటూ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అతి తక్కువ ఓటర్లున్న అల్లూరి సీతా రామరాజు జిల్లా పోలింగ్ శాతంలో ముందు వరుసలో నిలిచింది. 4,669 మంది ఓటర్లకు 3,637 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 77.90 శాతం పోలింగ్ నమో దైంది. ఈ జిల్లాలో పోలింగ్ స్టేషన్ల సంఖ్య అత్యల్పమే. ఏలూరు జిల్లాలో 42,282 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 29,651 మంది ఓటు హక్కును వినియో గించుకున్నారు. జిల్లా కేంద్రం ఏలూరులో అన్నీ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు పలుచగానే కనిపించారు. నిరీ?త సమయా నికి ముందుగానే పోలింగ్ కేంద్రాలు ఖాళీ అయ్యాయి. ఉంగుటూరు నియోజక వర్గంలో ఎమ్మెల్యే ధర్మరాజు ఒకవైపు, తెలుగు దేశం జిల్లా అ?ధ్యక్షుడు గన్ని వీరాంజనే యులు మరోవైపు పోలింగ్ కేంద్రాల వద్దే ఉండి పరిస్థితిని అంచనా వేస్తూ వచ్చారు. పోలవరం నియోజకవర్గంలో ఆది నుంచి ఓటర్ల నుంచి స్పందన కనిపించలేదు. కుక్కునూరు పోలింగ్ కేంద్రంలో దాదాపు 75 శాతం మేరకు పోలింగ్ నమోదు కాగా, వేలేరుపాడులో 81.31 శాతం నమోదు కావడం విశేషం దెందులూరు నియోజక వర్గంలో ఉదయం నుంచే ఓటర్లు ఉత్సా హంగా ముందుకు కదిలారు. చింతలపూడి నియోజకవర్గంలో వివిధ పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే రోషన్ కుమార్ సందర్శించారు.

**అధికారుల సందర్శన** పోలింగ్ సరళిని పరిశీలించేందుకు కలెక్టర్ కె.వెట్రిసెల్వి వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శిం చారు. ఏలూరు ఆర్డీవో అంబరీష్‌తో కలిసి నగరంలోని సెయింట్ గ్జేవియర్, అశోక్‌నగర్‌లోని పీడీబీటీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళిని వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్ సెయింట్ గ్జేవియర్ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష‘ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

**పోలింగ్ ఆసాంతం పోటాపోటీ** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ ఒకవైపు మందకొడిగా సాగి నా.. ఇంకోవైపు తెలుగుదేశం అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు మ?ధ్య పోటీ హోరా హోరీగా సాగినట్లే కనిపించింది. పోలింగ్ కేంద్రాల వద్ద తెలుగుదేశం, పీడీఎఫ్ అనుకూలురు ఎక్కడికక్కడ గుమి గూడి ప్రచారం చేశారు. ఈ నేప???థ్యంలో టీడీపీ పక్షాన ఓటర్లకు ఎరవేసేందుకు ప్రయత్నిం చారంటూ పీడీఎఫ్ అభ్యర్థి మద్దతుదారులు ఆరోపణలు చేశారు. ఎన్నికల నిబంధనలకు పాతరేసి డబ్బులు పంపిణీ చేస్తూ అక్రమా లకు పాల్పడ్డారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లింగరాజు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఆరోపించారు. ఎన్నికల శిబిరాల పేరుతో జాతరలా నిర్వహించారని, దొంగ ఓట్లు వేసేందుకు బరి తెగించారంటూ టీడీపీపై ఆరోపణలు చేశారు. జరిగిన అక్రమాలపై ఎన్నికల అ?ధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఇంకోవైపు పెదవేగిలో అ?ధికార పార్టీ నేతలు పీడీ ఎఫ్ అభ్యర్థి ఏజెంట్లు, కార్యకర్తలపై దాడికి తెగబడ్డారని వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపా??ధ్యక్షుడు రవి, జిల్లా కార్యదర్శి పి.రామక ృష? ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా అ?ధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

**ఓటర్ల స్లిప్పులు ఎక్కడ ?** అధికార యంత్రాంగం గ్రాడ్యుయేట్ ఓటర్ల ఓటర్ల స్లిప్పు ల పంపిణీ సక్రమంగా చేయలేకపోయిం ది. దీంతో ఓటర్ల స్లిప్పుల కోసం పడిగాపు లు, ఎదురుచూపులు తప్పలేదు. పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ, పీడీఎఫ్ నేతలు ఏర్పాటు చేసిన టెంట్ల వద్ద ఓటర్ స్లిప్పుల ను తీసుకుని వేశారు. కొంత మంది ఎన్ని కల సంఘం ఇచ్చిన వాట్సాప్ నెంబర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని వచ్చి ఓట్లేశారు.

**ఓటు వేసిన ప్రముఖులు** పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో ఓటు వేసిన ప్రముఖుల్లో భీమవరంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, పాలకొల్లులో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, భీమ వరంలో శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు, ఆకివీడులో డిప్యూటీ స్పీకర్ రఘు రామక ృష?రాజు, తణుకులో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాక ృష?, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి, ఏలూరులో ఎమ్మెల్యే బడేటి చంటి, పోలవరంలో బాలరాజు, కైకలూరులో కామినేని శ్రీనివాస్ తదితర ప్రముఖులు తమ ఓటును వినియోగించుకున్నారు.

**పోలింగ్ సరళిని పరిశీలించిన మంత్రి సారథి** చాట్రాయి : నూజివీడు ఎమ్మెల్యే, గ ృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి గురువారం చాట్రాయిలో ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించారు. గ్రామాల వారీగా మొత్త ఓట్లు, నమోదయిన ఓట్ల వివరాలను నాయకులను అడిగి తెలుసుకున్నారు.

**స్ట్రాంగ్‌రూమ్‌కు బ్యాలెట్ బాక్సులు** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా పూర్తికావడంతో, బ్యాలెట్ బాక్సులకు ప్రత్యేకమైన సీళ్లు వేసి, పోలీస్ బందోబస్తు నడుమ ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు రూట్ల వారీగా పీవోలు చేర్చుతున్నారు. వీటిని జిల్లాల వారీగా ప్రాధాన్యతా క్రమంలో 456 పోలింగ్ కేంద్రాల బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఏర్పాటు చేసిన మార్కింగ్ వద్ద బాక్సులు ఉంచి ఆ గదికి సీల్ వేస్తారు. మార్చి 3న జరిగే కౌంటింగ్ వరకు భారీ భద్రతను కల్పిస్తారు. అభ్యర్థుల సమక్షంలో కౌంటింగ్ రోజున బ్యాలెట్ బాక్సులను నియమిత ప్రకారం నిర్దేశించిన టేబుళ్లపై తీసుకొచ్చి 17 రౌండ్ల మేర కౌంటింగ్ చేపడతారు.

**బ్యాలెట్లకు పటిష‘ భద్రత : కలెక్టర్** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం?ధించిన బ్యాలెట్ బాక్సులను పటిష‘ భద్రత కల్పించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సర్ సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను గురువారం పరిశీలించారు. సీసీ టీవీ పర్య వేక్షణ కేంద్రాన్ని, కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాటు చేసిన టేబుళ్లను పరిశీలించారు. జేసీ ధాత్రిరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వర రావు, ఆర్డీవో అంబరీష్, రమణ, కమిషనర్ భానుప్రతాప్ పాల్గొన్నారు.

**విధులు అప్రమత్తంగా నిర్వర్తించాలి : ఎస్పీ** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ కేపీఎస్ కిశోర్ గురువారం రాత్రి ఏలూరు సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎలక్షన్ బ్యాలెట్ బాక్సులను, స్టాంగ్ రూముల వద్ద భద్రతా చర్యలను పరిశీలించారు.

## ముగిసిన మహా కుంభమేళా,

మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యమునా, సరస్వతి మాతలు క్షమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విషయంలో లోపాలున్నా, భక్తులెవరైనా అసౌకర్యానికి గురైనా మన్నించాలని కోరారు. మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగిసింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు. అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు. ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు.

## క్షతగాత్రుని పరామర్శించిన బీ ఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు





**ములుగు జిల్లా బ్యూరో పల్లె వెలుగు (ఫిబ్రవరి 27)** గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పండుగ సునీల్ తలకు తీవ్రమైన గాయం కావడంతో హైదరాబాదులోనూ ప్రవేంట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈ విషయం తెలుసుకున్న లక్ష్మణరావు సునీల్ ను వారి కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి మనో ధైర్యం చెబుతూ వారికి హామీ ఇచ్చారు. యువత హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని కోరారు రాత్రి వేళలో తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని ప్రజలను కోరారు తల్లిదండ్రులకు గరశోకాన్ని మిగిల్చవద్దని కోరారు. ఆయన వెంట ప్రదిప్ బాబు మరియు తదితరులు ఉన్నారు

# రూ.3.24 లక్షల కోట్లతో నేడే రాష్ట్ర బడ్జెట్!

### సూపర్ సిక్స్, ఇతర హామీలకు ప్రాధాన్యం! కూటమి వచ్చాక తొలి పూర్తిస్థాయి బడ్జెట్ అసెంబ్లీలో పయ్యావుల, మండలిలో కొల్లు వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న అచ్చెన్న పుస్తకాలకు స్వస్తి.. అంతా ట్యాబ్‌లలోనే!

కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత... తొలి పూర్తిస్థాయి బడ్జెట్ రూపుదిద్దుకుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2025–26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను శుక్రవారం ఉదయం శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. రూ.3.24 లక్షల కోట్లతో బడ్జెట్‌ను రూపొందించినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను నవంబరులో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.2.94 లక్షల కోట్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో పోల్చితే ఇది 10 శాతం ఎక్కువ. అటు అభివృద్ధి, ఇటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా... తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు నిధులు కేటాయించనున్నట్లు సమాచారం. 'సూపర్ సిక్స్'లో ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలతోపాటు సంక్షేమానికి భారీగా కేటాయింపులు ఉంటాయని... కేంద్ర సహకారంతో వీటిని అమలు చేసేలా పద్దులు రూపొందించారని తెలుస్తోంది. వచ్చే ఏడాది జూన్ 12వ తేదీ నాటికి 5 లక్షల ఇళ్లను పేదలకు కట్టించి ఇవ్వాలన్న లక్ష్యం నెరవేరేలా అవసరమైన మేరకు నిధులు కేటాయించినట్లు సమాచారం. అమరావతి, పోలవరంతోపాటు... వెలిగొండ, వంశధార, హంద్రీనీవా ప్రాజెక్టులకు బడ్జెట్లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిసింది.



**వాస్తవిక అంచనాలతో...** కూటమి సర్కారు ఇప్పటిదాకా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తోనే సరిపుచ్చింది. ఇప్పుడు తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతోంది. అధికారంలోకి రాగానే బడ్జెట్ రూపొందించాలని భావించినా... గత ఐదేళ్ల ఆర్థిక విధ్వంసం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టత లేకపోవడంతో అది కుదరలేదు. ఇక... కేంద్రం నుంచి వచ్చే నిధులపైనా తగిన అంచనా లేకపోవడంతో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదు. ఇప్పుడు... కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన కేటాయింపులు, పన్నుల్లో వాటాలపై స్పష్టత వచ్చిన నేపథ్యంలో వాస్తవిక అంచనాలతో రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించినట్లు చెబుతున్నారు. ఒకే ఏడాదిలో పూర్తిస్థాయిలో అదుతే లు స ృష్టించలేకపోయినప్పటికీ... జరిగిన విధ్వంసాన్ని చక్కదిద్ది, అభివృద్ధిని గాడిన పెట్టి, సంక్షేమానికి పెద్దపీట వేసేలా బడ్జెట్ ఉంటుందని ప్రభుత్వ వర్గాలు మాట.

**మంత్రివర్గ సమావేశం..** శుక్రవారం ఉదయం 9 గంటలకు జరిగే మంత్రివర్గ భేటీలో బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతారు. ఆ తర్వాత 10 గంటలకు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభమవుతుంది. మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర బడ్జెట్ ప్రవేశపెడతారు. బడ్జెట్ ప్రవేశపెట్టడం పూర్తికాగానే... వ్యవసాయ, అనుబంధ రంగాల బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రవేశపెడతారు. ఈ ఏడాది వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.50 వేల కోట్ల దాకా ఖర్చు చేసే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. అన్నదాత–సుఖీభవ, పంటల బీమా, వడ్డీ లేని – పావలా వడ్డీ రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ, సూక్ష్మసేద్యం, ప్రక ృతి వ్యవసాయం, ఆయిల్‌పామ్, రాయితీ విత్తనాలు, ఎన్టీఆర్ జలసిరి, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు భ ృతి, వ్యవసాయ సాంకేతిక పథకాలకు ప్రాధాన్యత ఇచ్చి, నిధులు కేటాయించనున్నట్లు తెలుస్తోంది.

**'పేపర్‌లెస్' బడ్జెట్** ఈ ఏడాది పూర్తిస్థాయి 'ఈ–బడ్జెట్'ను ప్రవేశపెడుతున్నారు. ప్రతి ఏటా బడ్జెట్ పుస్తకాలను రాత్రికి రాత్రి ప్రింట్ చేసి తెల్లవారే సరికి అసెంబ్లీకి తెచ్చేవారు. ఇప్పుడు ఈ సంప్రదాయానికి స్వస్తి పలికారు. సభ్యులందరికీ 'ట్యాబ్'లలోనే బడ్జెట్‌ను లోడ్ చేసిఇస్తారు.

## – రాఘవ రావు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**ములుగు రామప్ప పల్లె వెలుగు ఫిబ్రవరి 27** తాడ్వాయి ఈ రోజు తాడ్వాయి మండలం లోని కామారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొర్నిబెల్లి రాఘవ రావు నిన్న గుండెపోటు తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాఘవ రావు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు


ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు



# మార్చి 1వతేదీ నుంచి 6వతేదీ వరకు శ్రీరాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాలు.



**మంత్రాలయం ఫిబ్రవరి27:పల్లె వెలుగు (ప్రతినిధి)**
మంత్రాలయంలో జగద్గురులు శ్రీరాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాలు మార్చి 1వ తేదీనుంచి 6వ తేదీ వరకు శ్రీమఠంలో వైభవోపేతంగా జరుగనున్నాయి. – మార్చి 3వ తేదీన శ్రీరాఘవేంద్రుల 404వ పట్టాభిషేకమహోత్సవం, –6వ తేదీన శ్రీరాఘవేంద్రుల 430వ జయంతి ఉత్సవం జరుగు తుంది.
ఈ సందఠరేగా శ్రీమఠం ముందు ప్రాంగణంలో జ్ఞానయగ్న, అభినందన, అభివందన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాలలో పాల్గొనే భక్తులకు, స్థానికులకు శ్రీమఠం ముందు భాగంలో సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేయనున్నాయి. కారణ జన్ముడైన జగద్గురువులు శ్రీరాఘవేంద్రస్వామి 425 సంవత్సరాలకు పూర్వం నాటి సమాజంలో అంతరించి పోతున్న ఆధ్యాత్మిక చింతనకు పునరుజ్జీంపోసి ప్రజలను ధార్మికతవైపు అడుగులు వేయించడానికి, ధార్మిక, ఆధ్యాత్మికఓలలాడించనున్నాయి విశ్వవ్యాప్తం చేయడానికి అవతరించిన అలవైకుంఠపురి ద్వారపాలకుడు శంకుకరు? డాయన. శ్రీమహావిఘ?వు సాన్నిధ్యం నుంచి బ్రహ్మశాపం కారణంగా దివి నుంచి భువికి చేరిన ఆయనే శ్రీరాఘవేంద్ర స్వామి. అంతరించిపోతున్న ఆధ్యాత్మిక జ్యోతి. ఆర్షధర్మం ఈభువిపై అనంతవాహినిగా కొనసాగాలన్న తపనతో 1628లో సన్యాసం స్వీకరించి మహిమాన్విత గురువైనారు. తమిళనాట పుట్టి, కన్నడనాట చదువు సంధ్యలు నేర్చి తెలుగునేలపై కాలుమోపిన సమయంలో తుంగాతీరం పులకించిపోయింది. 70 సంవత్సరాల వయస్సులో సజీవంగా బృందావన ప్రవేశం చేసి అక్కడి నుంచే భక్తిపరిమళాలను విశ్వవ్యాప్తం చేస్తున్న శ్రీరాఘవేంద్రులు ఆధునిక మహారుషి. గత, భవిష్య తరాలకు ఆరాధ్యుడైన శ్రీరాఘవేంద్రులురో రాఘవుడే అనటంలో ఎలాంటి సందేహం లేదు. బృందివనం నుంచే భక్తులకు సందేశాన్ని ఇస్తూ వారిని సన్మార్గంలో నడుపుతున్న అరుదైన దైవం ఆయనే శ్రీరాఘవేంద్రులు. ఆ మహనీయుని జన్మ దినోత్సవం, మరియు పట్టిభిషేక మహోత్సవం ఈ నెల 25 నుంచి మార్చి 2వ తేదీవరకు స్వామివారు భక్తులను ఆధ్యాత్మిక తరంగాలలో భక్తులను ఓలలాడించనున్నాయి.
ఉత్సవాలవివరాలు:– రోజువారి జ్ఞానయగ్న వివరాలు:– శ్రీమఠం ప్రాకారంలో ప్రతిరోజు ఉదయం 10గంటకు 25న మంత్రాలయంకు చెందిన ఆనందాచార్య దీవాన్ జీచే 'అష్టోత్తర శతం జపతే' అన్న అంశంపై, 26న కంబదిన్నెకు చెందిన లక్ష్మినారాయణా చార్యులచే 'కమళనాథ ప్రశదోదయత్' అన్న అంశంపై, 27న హైదరాబాదుకు చెందిన మక్తల్ రాఘవేంద్రాచార్యులచే సాక్షీ హయస్యోత్రహి అన్న అంశంపై, 28న బెంగుళూరుకు చెందిన సంజీవాచార్ దేశ్ పాండేచే ' సర్వతంత్ర స్వతంత్రోసౌ అన్న అంశంపై, 29న హుబ్లికిచెందిన డాక్టరు నారాయనాచార్యులచే "తద్దర్శనం దురితకన్నన దవదూపం అన్న అంశంపై, మార్చి 1వ తేదీన మంత్రాలయంకు చెందిన సంస్కృత విద్యాపీఠం ప్రధానోపాధ్యాయులు వాదిరాజాచార్యులచే 'శ్రీపూర?భోద గురుతీర్థ పయోబ్ధిపారా' అన్న అంశంపై, 2వ తేదీన బెంగుళూరుకు చెందిన హెచ్ కే సురేశాచార్యులచే వాగ్ధేవతసరిదమం విమలీకరోతు' అన్న అంశంపై ఉపన్యాసాలు కొనసాగు తాయి. అభినందన, అభివందన కార్యక్రమాల వివరాలు:– శ్రీమఠం యోగీంద్ర మండపంలో రాత్రి 7 గంటలకు ఉత్సవాల సమయంలో ప్రతిరోజు కార్యక్రమాలలో వరుసగా బెంగుళూరుకు చెందిన విద్వాన్ విష?దాస నాగేంద్రాచార్యులు, బెంగుళూరుకు చెందిన వేద విద్వాన్ గోవిందభట్, రాయచూరుకు చెందిన మహాధికారి, పురోహిత్ విజయీంద్రాచార్, బెంగుళూరుకు చెందిన విద్వాన్ కృష?రాజ కుతుపాడి తదితరులు పాల్గొననున్నారు. ఉత్సవాల సందఠరేగా సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు:– శ్రీమఠానికి చెందిన యోగీంద్రమండపంలో ఈనెల 25వ తేదినుంచి మార్చి 2వ తేదీవరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు కనువిందు చేయనున్నాయి. వివరాలలోకి వెళ్ళితే... 25వ తేదీన సాయంత్రం 6 గంటలకు విద్వాన్ షేక్ మహబూబ్ సుభాని నాదస్వరాలాపన, రాత్రి 7 గంటలకు శ్రీమఠం కార్యక్రమం ఉంటాయి. 26వ తేదీన సాయంత్రం 6 గంటలకు బెంగళూరుకు చెందిన కుమారి చైత్రవాణి సంగీత కచేరి,రాత్రి 7.30 గంటలకు బెంగుళూరుకు చెందిన జాదూగర్ కడబ శ్రీనివాస్ మ్యాజిక్ షో, రాత్రి 9 గంటలకు మైసూరుకు చెందిన శ్రీదుర్గ నృత్య అకాడమి చారిటబుల్ ట్రస్టు చే భరతనాట్యం,, 27వ తేదీన సాయంత్రం 6 గంటలకు బెంగుళూరుకు చెందిన విదుషీ శ్రీమతి వసుదాప్రసాద్, కుమారి విభలచే వీణ కరాత్రిరాత్రి 7



గంటలకు బెంగుళూరుకు చెందిన విదూషి శ్రీమతి వసుదాప్రసాద్, కుమారి విభలచే వీణకచేరి. రాత్రి 7.30 గంటలకు బెంగుళూరుకు చెందిన విదూషీ శ్రీమతి అర్చనాకులకరి?చే దాసవాణి, రాత్రి 7.30 గంటలకు బెంగుళూరుకు చెందిన సూర్య ఆర్ట్స్ ఇంటర్నేషనల్ వారిచే శ్రీరాఘవేంద్ర వైభవోత్సవ నృత్యరూపకం, 28వ తేదీ సాయంత్రం 6 గంటలకు చెన్నరాయపట్నంకు చెందిన కుమారి స్వాతి భరద్వాజ్ చే భరతనాట్యం, రాత్రి 7.30 గంటలకు హూబ్లికి చెందిన భావదీప శిక్షణాసంస్థ వారిచే హరిసర్వోత్తమ సంస్కృతిధర్మ, ఇతర కార్యక్రమాలు. రాత్రి 9 గంటలకు రాయచూరుకు చెందిన కుమారి జి సుమేధచే హిందూస్తానీ సంగీత కచేరి, 29వ తేది సాయంత్రం 6 గంటలకు కర్నూలుకు చెందిన శ్రీవిద్వాన్ శ్రీరామకృష? వరప్రసాదరావుచే భక్తి గీతాలాపన, రాత్రి 7.30 గంటలకు హుబ్లికి చెందిన భావదీప శిక్షణ సంస్థవారిచే హరిసర్వోత్తమ సంస్కృత ధర్మ, ఇతర కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు రాయచూరుకు చెందిన కుమారి జి సుమేధచ హిందూస్థానీ సంగీత కచేరి, 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు కర్నూలుకు చెందిన శ్రీవిద్వాన్ రామకృష?వర ప్రసాదరావుచే భక్తిగీతాలాపన, రాత్రి 7.30గంటలకు హుబ్లికి చెందిన విద్వాన్ శ్రీబాలచంద్ర నకోడ్, విధూషీ కుమారి అర్పిత ప్రహళ్ళాదజోషిచే హిందూస్థానీ సంగీతకచేరి. రాత్రి 9 గంటలకు బెంగుళూరు కు చెందిన కుమారి జే. నమ్రతచే భరతనాట్యం, ఫిబ్రవరి 1వ తేదీన సాయంత్రం 6 గంటలకు బెంగళూరుకు చెందిన

# బంగాళాఖాతంలో తీవ్ర భూకంపనలు



**మంత్రాలయం ఫిబ్రవరి27 పల్లె వెలుగు (ప్రతినిధి)**
బంగాళాఖాతంలో తాజాగా సంభవించిన భూకంపం తీవ్రత రిక్టరు స్కేల్ పై 5.1గా రికార్డు అయ్యింది. 19.52 ఉత్తర అక్షాంశం 88.55 తూర్పు రేఖాంశం మధ్య 27వ తేదీ తెల్లవారుజామున 6 గంటల10 నిమిషాలకు భూమి ప్రకంపించినట్లు నేషనల్ సెల్మాలజీ సెంటర్ వెళ్ళడించినట్లు విశ్వసనీయ సమాచారం.

# ఎద్దుల పోటీలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్



**మహానంది . ఫిబ్రవరి 27 . పల్లె వెలుగు**మహాశివరాత్రి సందఠరేగా శ్రీశైలం నియోజకవర్గం మహానంది పుణ్యక్షేత్రం నందు నిర్వహించిన అఖిలభారత ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలను రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందఠరేగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈ ఎద్దుల పోటీలు కేవలం సంప్రదాయ క్రీడ మాత్రమే కాకుండా, రైతులకు మరియు పశుసంవర్ధక రంగానికి మద్దతునందించే గొప్ప కార్యక్రమని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు, ఈ పోటీలు వ్యవసాయాన్ని, ఆరోగ్యవంతమైన పశుపోషణను, రైతుల ఆసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు... గ్రామీణ సంప్రదా యాలను, రైతుల అభివృద్ధిని, పశుసంవర్ధకాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వివరించారు.ఈ కార్యక్రమంలో కొట్టాల శివ నాగిరెడ్డి , ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని , కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి , అడ్వకేట్ మిట్నాల రాజేశ్వర్ రెడ్డి , కొట్టాల రాజేష్ మరియు స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, భక్తులు, రైతులు పాల్గొని ఉత్సాహంగా ఎద్దుల పందాలను తిలకించారు.



# కూర్చొన్న స్థితిలో ఉన్న శ్రీనివాసుడిని చూశారా



**మంత్రాలయం ఫిబ్రవరి27 పల్లె వెలుగు (ప్రతినిధి)**
ముసలితనం కారణంగా తనవద్దకు రాలేని ఒక భక్తుడి కోసం కలియుగ దైవమైన శ్రీనివాసుడు అతని కోటకే వెళ్లారు.స్వయంభువుగా యోగముద్రలో వెలిసి ఆభక్తుని కోరికను తీర్చారు. ఆయన ఎవరో కాదు తిరుమలలో వెలిసిన శ్రీనివాసుడు ఆభక్తుడు ఎవరు. స్వామి ఎక్కడ వెలిశారు. అంటే కలియుగదైవంలో శ్రీనివాసుడికి పిల్లనిచ్చి పెళ్లి చేసిన ఆకాశరాజుకు స్వయాన సోదరుడే ఈతొండమాన్ చక్రవర్తి. శ్రీవారికి గొప్ప భక్తుడైన ఈతొండమానుడు అగస్త్యాశ్రమంలో సేద తీరుతున్న శ్రీనివాసుడిని దర్శించుకొంటాడు. శ్రీనివాసుని ఆదేశాలను అనుసరించి తొండమానుడు విశ్వకర్మ సహాయంతో సప్తగిరుల పై శ్రీనివాసుడి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తాడు. ఆలయ నిర్మాణం పూర్తైన తర్వాత ప్రతిరోజూ తిరుమలకు వెళ్లి తొండమానుడు శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకొని వచ్చేవాడు. శ్రీవారి దర్శన అనంతరమే రాజ్య వ్యవహారాలు చూసుకోవడానికి అలవాటు అయ్యింది. ఒక రహస్య సొరంగమార్గం గుండా ప్రతి రోజూ తిరుమలకు వెళ్లి వచ్చేవాడు. కాగా కాలక్రమంలో ముసలితనం కారణంగా తొండమానుడు తిరుమలకువెళ్లలేకపోతాడు.దీంతో జీవిత చరమాంకంలో ఉన్నానని అందువల్ల తిరుమలకు రాలేకపోతున్నాని మొర పెట్టుకొంటాడు. దీంతో తన ఇంటనే స్వామి వెలిసి ఉండాలని ఆ కలియుగ దేవుడిని వేడుకొంటాడు.



తొండమాను చక్రవర్తి భక్తికి మెచ్చిన శ్రీవేంకటేశ్వర స్వామి తొండమాన్ ఇంటనే స్వయంభువుగా ఉదవించారు. ఒక చేతితో యోగముద్ర, మరోచేతితో అభయహస్తం కలిగి ఉండటంతో పాటు శ్రీదేవి, భూదేవి సమేతుడిగ ప్రసన్న వేంకటేశ్వరుడిగా దర్శనం ఇస్తాడు. చాలా చోట్ల శ్రీవారు నిలుచున్న స్థితిలో కనిపిస్తే ఇక్కడ మాత్రం కూర్చొన్న స్థితిలో దర్శన మిస్తాడు. ప్రపంచంలో



ఈస్థితిలో వేంకటేశ్వరుడు భక్తులకు ధర్శనమిచ్చేది ఇక్కడ మాత్రమే.ఇక ఈస్వామివారిని దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. ఇక్కడ తామరగుంట పుష్కరిణి ఉంది. తిరుమలలోని ఆకాశగంగ, కపిల తీర్థం జలపాతాల నుంచి వచ్చే నీటిని కాలువల ద్వారా తొండమనాడులోని తామర గుంట పుష్కరిణిలోకి మళ్లిస్తారు. ఈజలాలతోనే స్వామివారికి నిత్యాభిషేకం జరుగుతుంది. ఈక్షేత్రం తిరుపతికి 30 కిలోమీటర్ల దూరంలో, శ్రీకాళహస్తి పట్టణానికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఈతొండమనాడు గ్రామం ఉంది. ఇక్కడికి చేరుకోవడానికి తిరుపతి శ్రీకాళహస్తి నుంచి ప్రతి అరగంటకు ఒక బస్సు అందుబాటులో ఉంటుంది.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడండి

## వైద్యాధికారి డాక్టర్ రఘు



**కర్నూలు పల్లె వెలుగు..**రామళ్లకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి సంవత్సరం బ్రహ్మగుండంలో జరిగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్నిజిల్లా సంచార చికిత్స కార్యక్రమ అధికారి డాక్టర్. రఘు సందర్శించారు , అక్కడ సిబ్బంది భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించినారు. అనంతరం మాట్లాడుతూ పుణ్యక్షేత్రానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు దీక్షతో చేరుకుంటారు. వీరందరిని అతిథులుగా భావించి అన్న దానము కార్యక్రమమును విరివిగా నిర్వహించుచున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున భక్తులకు మరియు దాతలకు ఈ క్రింద కనబరచిన ఆరోగ్య సలహాలు పాటించవలెనని కోరుతున్నాము. భక్తులకు ఆహారముతో పాటు పరిశుభ్రమైన నీటిని అందించడము మంచిది.త్రాగు నీరు కలుషితము కాకుండా చూడాలి, చెంబులు, గ్లాసులు, మగ్గులు త్రాగు నీళ్ళలో ముంచరాదు.త్రాగు నీరు శుభ్రమైన పాత్రలలో ఏర్పాటు చేసి వాటికి కుళాయి బిగించి వాడడము ద్వారానీరు కలుషితము కాదు. అవకాశము ఉన్నచో దాతల సహకారముతో మినరల్ వాటర్ పాకెట్లు అందించండ%శీ% చేయాలి. వేడి వేడి ఆహారపదర్థాములు మాత్రమే భక్తులకు వడ్డించవలెను. భోజన పదార్థములలో నూనెలు, మసాలాలు, కారము ఎక్కువగా వాడరాదు భోజనము తయారు చేయువారు, వడ్డించు వాళ్ళు చేతులను శుభ్రముగా సబ్బుతో కడుగుకొనవలెను. దీరెకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని ఎవరికి ఏ సమస్య తలెత్తిన ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రములో కావలసిన సేవలు ఆరోగ్య కార్యకర్తల ద్వార పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్. భువనతేజ , హెల్త్ సూపర్ వైజర్ మోహన్ , ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్త మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



# కైలాస పర్వతాన్ని ఎవరూ ఎందుకు ఎక్కలేరనేది ఇప్పటికీ ఒక పెద్ద రహస్యం.

అయితే కైలాస పర్వతం ఎత్తు ఎవరెస్ట్ శిఖరం కంటే చాలా తక్కువ. ప్రపంచంలో కైలాస పర్వతాన్ని అధిరోహించడమే కాకుండా తిరిగి వచ్చిన ఏకైక వ్యక్తి ఎవరో తెలుసుకోండి.అజేయమైనదిగా పరిగణించబడే కైలాస పర్వతానికి సంబంధించిన రహస్యాలను నాసా కూడా ఛేదించలేకపోయింది. మనుషులను వదిలేయండి, ప్రపంచంలోనే ఎత్తైన శిఖరమైన ఎవరెస్ట్‌ను వేలాది మంది అధిరోహించినప్పటికీ, హెలికాప్టర్లు కూడా కైలాస పర్వతాన్ని చేరుకోలేక పోయాయి. చంద్రుడిని చేరుకున్న మనిషి కైలాస పర్వతం 6,600 మీటర్ల ఎత్తును అధిరోహించ లేకపోవడానికి గల కారణాలు ఏమిటి? శివుని నివాసమైన కైలాస పర్వతాన్ని ఎక్కడానికి ప్రయత్నించిన వారు బ్రతకలేకపోయారు. ఈ విషయంలో చైనా నుండి నాసా వరకు అందరూ లొంగి పోయారు. కానీ కైలాస పర్వతాన్ని అధిరోహించి సజీవంగా తిరిగి వచ్చిన వ్యక్తి ఉన్నాడని చెబుతారు. ఇప్పటివరకు ఒకే ఒక్క వ్యక్తి శివుని నివాసమైన కైలాస పర్వతాన్ని అధిరోహించ గలిగాడు, ఆయన బౌద్ధ సన్యాసి మిలరేపా. 11వ శతాబ్దంలో, బౌద్ధ సన్యాసి మిలరేపా కైలాస పర్వతాన్ని అధిరోహించడంలో విజయం సాధించాడు. ప్రపంచంలో కైలాస



పర్వతాన్ని అధిరోహించి సజీవంగా తిరిగి వచ్చిన ఏకైక వ్యక్తి మిలరేపా. ఈ పర్వత శిఖరాన్ని చేరుకుని తిరిగి వచ్చిన మొదటి ఏకైక వ్యక్తి ఆయన. పర్వత శిఖరానికి చేరుకుని తిరిగి వచ్చిన తర్వాత మిలారెపా ఏమీ మాట్లాడకపోయినా, అక్కడ అతను ఏమి చూశాడు లేదా అనుభవించాడు అనేది ఇప్పటికీ ఒక రహస్యంగానే ఉంది.

**కైలాస పర్వత రహస్యం..** కైలాస పర్వతానికి సంబంధించిన అనేక రహస్యాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఉదాహరణకు, ఇక్కడికి వచ్చిన తర్వాత హెలికాప్టర్లు దారి తప్పిపోతాయి లేదా ప్రమాదాల్లో చిక్కుకుంటాయి. భూమికి ఒక వైపు ఉత్తర ధ్రువం, మరోవైపు దక్షిణ ధ్రువం ఉన్నాయి. ఈ రెండింటి మధ్యలో హిమాలయాలు ఉన్నాయి, దీని కేంద్రం కైలాస పర్వతం. దీని కారణంగా ఇక్కడ అనేక అతీంద్రియ సంఘటనలు జరుగుతాయి. ప్రజలు కైలాస పర్వతం లేదా మానస సరోవరం దగ్గరకు వెళ్ళినప్పుడు, వారు నిరంతర శబ్దం వింటారని చెబుతారు. మీరు ఈ శబ్దాన్ని జాగ్రత్తగా వింటే, అది డమరు లేదా ఓం శబ్దం లాగా వినిపిస్తుంది. అయితే, ఈ శబ్దం మంచు కరగడం వల్ల కూడా వస్తుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ప్రపంచంలోని 4 ప్రధాన మతాలకు (హిందూ, జైన, బౌద్ధ సిక్కు) కైలాస పర్వతం కేంద్రం.

# ఇంటి పట్టాలు మంజూరు చేయకుండా పేదల జోలికొస్తే సహించం: సిపిఐ



**ఆరు రోజులుగా దీక్షలు చేస్తున్నా మొద్దు నిద్రలో ఉన్న రెవిన్యూ అధికారులు**

**బద్వేల్ భూ పోరాటాలకు మద్దతుగా జిల్లా వ్యాప్త ఉద్యమం చేస్తాం..**

**సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు బి . రామయ్య**

బద్వేలు ఫిబ్రవరి 27 పల్లె వెలుగు : గత సంవత్సర కాలంగా గోపవరం మండలం పి పి కుంట వద్ద గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంలో రెవిన్యూ అధికారులు జాప్యం చేయడాన్ని నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పీ. పీ గుంట ఏ.బి బ ర్ధన్ కాలనీవాసులు గత ఆరు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను గురువారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య ప్రారంభించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని నిరుపేదలు మండల వ్యాప్తంగా ఉన్న వారు గత ప్రభుత్వ హయాంలో సర్వేనెంబర్ 15 61 ప్రభుత్వ భూమిలో గుడిసెలు రేకుల షెడ్లు వేసుకొని జీవిస్తున్నారని అలాంటి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తాసిల్దార్, ఆర్డీవో, ద ృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంతో విదిలేని పరిస్థితుల్లో రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారని ఇంత జరుగుతున్న ఏ ఒక్క రెవిన్యూ అధికారి కనీసం అటువైపు రాకపోవడం శోచనీయం అని పేదల పట్ల రెవెన్యూ అధికారులు అలసత్వం చేస్తున్నారని మండలంలో తాసిల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరం నుంచి కబ్జాల పరంపర కొనసాగుతున్నదని శ్రీనివాసపురం నుండి పి.పి కుంట వరకు భూ బకాసురులు కబ్జాదారులు ఎకరాలు ఎకరాలు ఆక్రమించుకుంటే వాళ్ల పట్ల రెవెన్యూ అధికారులు ఉదాసీనంగా ఉన్నారని కేవలం రెండు సెంట్లు జాగాను పేదవాడు ఆక్రమిస్తే అదేదో అంతర్జాతీయ సమస్య అయినట్లు రూములను పడగొడతాం అని హెచ్చరిక జారీ చేయడం చూస్తుంటే భారత రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కు కూడా కాలరాస్తున్నారు ప్రతి మనిషికి కూడు గూడు గుడ్డ ఇవ్వాల్సిన ప్రభుత్వాలు వాటి నుంచి పక్కకు వైదలడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎర్రజెండా ఆశ్రయించి భూపరటలు



నిర్వహిస్తే అక్కడ కూడా పేద ప్రజలకు అన్యాయం చేయాలని అధికారులు చూస్తున్నారని అయితే పేదల జోలికి వస్తే ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జైలుకు పంపించిన ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికీ పేదలకు ఇంటి పట్టాలు మౌలిక సౌకర్యాలు దక్కేంతవరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని ఆయన తెలిపారు దీక్షలో ఉన్న వారు మొక్కవోని ధైర్యంతో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు దీక్ష భూ ఆయన కోరారు మీరు చేస్తున్న పోరాటానికి జిల్లా పార్టీ తో పాటు ప్రొద్దుటూరు పార్టీ కూడా మీకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ భూ పోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ రమణ శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు ఓబులమ్మ లక్ష్మమ్మ కే .పెంచలయ్య విజయ్ సుబ్బారాయుడు మరియు 21 మంది కాలనీవాసులు దీక్షలో కూర్చున్నారు.

## కోనసీమ మోనాలిసా' అంటూ బాలికపై పోస్టింగ్

### యువకుడిపై పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

కుంభమేళాలో పూసలు అమ్మే మహిళను వీడియో తీసి.. మోనాలిసా అంటూ ప్రచారం చేయడంతో ఆమె పాపులర్ అయిపోయింది. ఆ ప్రభావంతోనేమో.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలో ఆదివారం జరిగిన సత్తెమ్మతల్లి తీర్థంలో పూసలు అమ్ముకుంటున్న బాలికను సత్తి దేవిశ్రీప్రసాద్ అనే యువకుడు వీడియోతీసి ఇన్‌స్టాగ్రామ్‌లో 'కోనసీమ మోనాలిసా' అంటూ పోస్టింగ్ పెట్టాడు. ఈ పోస్టింగ్‌కు లక్షల్లో లైకులు వచ్చినా.. పదో తరగతి చదువుతున్న ఆమెను సహ విద్యార్థినులు ఎగతాళి చేయడంతో మనస్తాపానికి గురైంది. దీంతో ఆ బాలిక పినతల్లి ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం కేసు నమోదు చేశారు.

## యూనివర్సిటీని మెప్పించిన చుంచులూరు చిత్ర కళ...



మర్రిపాడు ఫిబ్రవరి 27 పల్లె వెలుగు : శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి లో ఈ నెల 27న అంతర్జాతీయ మాత ృ భాషా ఉత్సవాలు–2025. ప్రాచ్య పరిశోధనా సంస్థ,మరియు తెలుగు అధ్యన శాఖ,తెలుగు సంపద బెంగుళూరు వారి. ఆద్వర్యంలో ,తెలుగు భాష సంస్కృతి ,సంప్రదాయాలు మీద (తెలుగు మహాసభ నిర్వహణ సందరమేుగాచిత్ర కళా ప్రదర్శన ను తిరుపతి ఆర్ట్ సొసైటీ వారు నిర్వహించిన కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఉప కులపతి అప్పారావు అన్నమయ్య భవన్ లో లాంఛనం గా ప్రారంభించారు.ఇరువై ఐదు మంది విశిష్ట చిత్ర కారులు చేసిన,వేసిన చిత్రాలను ప్రదర్శించారు.అందులో చుంచులూరు ఉన్నత పాఠశాల తెలుగు టీచర్ శివ శంకరయ్య దారముతో చేసిన ప్రతిమలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఉపకులపతి ,మరియు తెలుగు శాఖ పెద్దలు పి. సి.వెంకటేశ్వర్లు దారపు ప్రతిమలను ఆశక్తి గా తిలకించి తయారి విధానాన్ని అడిగితెలుసుకునీ ప్రత్యేకముగా అభినందించారు.వారికి తెలుగు టీచర్ అన్నమయ్య ప్రతిమను అందించారు.

# శునకాల బెడద నియంత్రణకు చర్యలు

**శస్త్ర చికిత్స కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ రవీంద్ర బాబు**

**చికిత్సలకు ఏడబ్లూబిఐ అనుమతులు మంజూరు**

**సంతాన నిరోధక శస్త్ర చికిత్సలను ప్రారంభించినట్లు వెల్లడి**

కర్నూలు పల్లె వెలుగు..... నగరంలో శునకాల బెడద నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. గురువారం ఆయన గార్గేయపురం డంప్ యార్డులోని శునకాల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో కుక్కల బెడద నియంత్రణకు సంబంధించి, వాటికి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలను తిరిగి పునః ప్రారంభించినట్లు వెల్లడించారు. ఏజెన్సీకి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికెట్ లేనందున గత ఏడాది ఆగస్టు 8న శస్త్ర చికిత్సలు నిలిచిపోయాయని, తిరిగి ప్రారంభించేందుకు అనుమతుల కోసం ఇటీవల భారత జంతు సంక్షేమ మండలికి దరఖాస్తు చేసుకున్నామన్నారు. మండలి సభ్యురాలు గత నెల 8న శస్త్ర చికిత్స కేంద్రాన్ని పరిశీలించారని, ఇటీవల అనుమంతులు మంజూరు చేశారన్నారు. దీంతో శునకాలకు శస్త్ర చికిత్సలను పునః ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క శునక శస్త్ర చికిత్సక రూ.1500 రూపాయలను ఏజెన్సీకి నగరపాలక వెచ్చిస్తుందన్నారు. నగరంలో దాదాపు 15 వేల శునకాలు ఉండొచ్చని, గతంలో 10054 శునకాలకు ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు.



## యూకే హై కమిషనర్ కు అహోబిలం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 27 పల్లె వెలుగు యూకే హై కమిషనర్ ను మార్చి 3 నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రంలో జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావలసినదిగా దేవస్థానం మనియార్ సుదర్శన్ బుధవారం బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఢిల్లీలో జరిగిన కమిషనర్ కుమారుని వివాహ వేడుకలలో కూడా మనియార్ సుదర్శన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందరరేగా మనియార్ సుదర్శన్ అహోబిలం దేవస్థానం య్నొక్క ప్రాముఖ్యతను యూకే కమిషనర్, వారి కుటుంబ సభ్యులకు వివరించారు.

# భక్తజన సంద్రంగా మారిన అహోబిలం...







**అహోబిలం చేరుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పార్వేట పల్లకి**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 27 పల్లె వెలుగు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం గురువారం భక్త జనసంద్రంగా మారింది. జనవరి 15న కొండ దిగి 44 రోజుల పాటు పార్వేట కు బయలుదేరిన ఎగువ అహోబిలం ఉత్సవమూర్తి శ్రీ జ్వాలానరసింహస్వామి, దిగువ అహోబిల ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాద వరద స్వామి వార్ల పార్వేట పల్లకి తిరిగి అహోబిలంకు చేరుకుంది. బ్రహ్మోత్సవాలలో జరిగే

తన వివాహానికి సాక్షాత్తు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారే చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి ఆహ్వానించడం శతాబ్దాల కాలంగా ఆనవాయితీగా కొనసాగుతున్నది. ఇందులో భాగంగా శ్రీ స్వామి వారు తమ పర్యటనను పూర్తి చేసుకొని అహోబిలం గ్రామానికి చేరుకున్న సందరరేగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద దేవస్థానం అధికారులు సిబ్బంది, అర్చకులు, విద్యుత్ శాఖ అధికారి ఏడి రవికాంత్ చౌదరి, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలను తొలగించడంపై ప్రజా సంఘాలు నిరసన



పాములపాడు ఫిబ్రవరి 27 పల్లె వెలుగు :-పాములపాడులోని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న ఆధ్వర్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో బి.ఆర్.అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలను తొలగించడంపై ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి, శెట్టి.శివలింగం, బీసీ సంఘం నాయకుడు జి.సాయి క ృష?, తదితర ప్రజా సంఘాల నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కె. అంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, వైసిపి నాయకుడు ఎస్.శివలింగం, బీసీ సంఘం నాయకుడు జి.సాయి క ృష?, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బిజెపి, ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్న అత్యంత గౌరవనీయులైన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మరియు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ చిత్రపటాలను తొలగించి, అక్కడ పిఎం నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఫోటోలను పెట్టడం భారతీయులందరికి చాలా అవమానకరమన్నారు. మొత్తానికి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, భారత రాజ్యాంగాన్ని భూస్థాపితం చేయాలని దుర్మార్గమైన ఆలోచన చేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై దాడులు చేసి అమాయకులను చాలామందిని చంపడం చాలా బాధాకరమన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, దేశాన్ని అభివ ృద్ధి చేయకుండా ప్రజల ద ృష్టిని మళ్ళించడానికి చర్చిలపై, మసీదులపై దాడులు చేయించడం, కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి, అన్నదమ్ములుగా ఉన్న బహుజనులను విడదీస్తున్నారన్నారు. కాబట్టి దేశంలోని బహుజనులందరూ భారత రాజ్యాంగాన్ని, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, మతసామరస్యాన్ని, మానవత్వాన్ని కాపాడడానికి కలిసి, మెలసి పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ఇన్ని సంఘటనలు జరుగుతున్న బిజెపి దళిత నాయకుల్లారా ఎక్కడున్నారు? ఈరోజు అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలు తొలగించారు, రేపు రాజ్యాంగాన్ని మార్చే పనిలో ఉన్నారని, బిజెపి దళిత నాయకులు, ఇతర పార్టీల దళిత నాయకుల్లారా కండ్లు తెరవండి, బానిస బతుకులు బ్రతకకండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం. వెంకట రమేష్, ప్రజాసంఘాల నాయకులు ఎస్.నాగరాజు, కే. రాజశేఖర్, కలబండి.గోపాల్, జి.రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్. మహబూబాషా, ఇతర నాయకులు రామసముద్రం నాగరాజు,దయామయుడు, కె. జక్కయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యాగంటి శివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీ ఉమామహేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



**పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**





కర్నూలు పల్లె వెలుగు..... యాగంటి శివరాత్రి బ్రహ్మోత్సవాలలో "శ్రీ ఉమామహేశ్వర స్వామివారికి శివరాత్రి సందరరేగా యాగంటి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాటసాని కుటుంబసభ్యులు నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి.."శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకుని రుద్రాభిషేకం, ప్రత్యేక పాలాభిషేకం నిర్వహించారు.. అనంతరం "జాగారం చేశారు" తెల్లవారుజామున ఉమామహేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవంలో పాల్గొని అనంతరం ఉమామహేశ్వర యాగశాల నందు హోమాలు నిర్వహించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు సతీమణి యాగంటి స్వామి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ కాటసాని ఉమామహేశ్వరమ్మ మరియు యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి పాల్గొన్నారు .

## ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం..

**బనగానపల్లె నియోజకవర్గం**

**కాంగ్రెస్ పార్టీ ఇన్చా ర్జి బాలు యాదవ్..**



బనగానపల్లె ప్రతినిధి ఫిబ్రవరి 27 పల్లె వెలుగు ) ధ్యానంతో సంపూర? ఆరోగ్యాన్ని పొందవచ్చునని బనగానపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాలు యాదవ్ అన్నారు. శివరాత్రి సందరరేగా శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని నాలుగు స్తంభాల మండపం సమీపంలో నూతనంగా నిర్మించిన సదాశివ శ్రీ గురుదక్షిణామూర్తి ఆచల ఆశ్రమం ప్రారంభానికి ఆశ్రమ పీఠాధిపతి గురు మద్దిలేటి స్వామి పిలుపుమేరకు ముఖ్య అతిథులుగా బాలు యాదవ్ హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మద్దిలేటి ఈ ఆశ్రమ నిర్మాణమునకు ఎంతో క ృషి చేశారని దీనివలన చుట్టుపక్కల ప్రజలు ధ్యానం చేసుకోవడానికి ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని ప్రతి ఒక్కరు ధ్యాన్యంలో పాల్గొని సంపూర? ఆరోగ్యాన్ని పొందవలెనని ఆయన కోరారు. భవిష్యత్తులో ఈ ధ్యాన మందిరమునకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# పోసాని కృష్ణమురళీ అరెస్టును తీవ్రంగా ఖండించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి




**కర్నూలు పల్లె వెలుగు** అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం కట్టలు తెంచుకుంటోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నియంతపాలన చేస్తున్నారు. కక్షలతో రాజకీయ ప్రత్యర్థులను, కళాకారులను, విశ్లేషకులను అరెస్టు చేస్తున్నారు. మహాశివరాత్రి లాంటి పర్వదినం రోజునా చంద్రబాబు అక్రమ అరెస్టులను ఆపడంలేదు. ప్రముఖ నటుడు, దర్శకుడు, రచయిత పోసాని అరెస్టుతో చంద్రబాబు కక్ష రాజకీయాలు పతాక స్థాయికి చేరాయి. ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేసి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారు.పోసాని కృష?మురళి కొన్నినెలల క్రితమే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టుగా ప్రకటించారు. తన కుటుంబ సభ్యుల అభిమతం మేరకు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని, ఎలాంటి రాజకీయ అంశాలపై ఇక మాట్లాడనని చాలా స్పష్టంగా చెప్పారు. దాదాపు 4 నెలలుగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గొంతుకు ఆపరేషన్ చేయించుకుని, ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నారు. అయినా సరే చంద్రబాబు సర్కారు తన క్రూరత్వాన్ని ఆపలేదు. మహాశివరాత్రి రోజుకూడా హైదరాబాద్ లో ఆయన ఇంటికి రాత్రిపూట పోలీసులను పంపి, అరెస్టు చేయించారు. తన కక్షలను తీర్చుకోవడానికి ఏకంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్న తీరుకు నిదర్శనం ఇది.చంద్రబాబు చేస్తున్న తప్పుడు రాజకీయాన్ని, తప్పుడు విధానాలను, ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపుతున్న వారిపై కక్ష తీర్చుకోవడానికి పోలీసు యంత్రాంగాన్ని, వ్యవస్థలను దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తికి న్యాయ సహాయం అందకుండా,బెయిలు కూడా రానీయకుండా, నెలలతరబడి జైల్లో అక్రమంగా నిర్బంధించేలా ఒక తప్పుడు సంప్రదాయాన్ని చంద్రబాబు తీసుకు వచ్చారు.టార్గెట్ చేయాలనుకున్న వ్యక్తిమీద రాష్ట్రవ్యాప్తంగా తమ టీడీపీ, కూటమి కార్యకర్తల చేత కేసులు పెట్టించడం, ఒక కేసులో అరెస్టు చేసి పీటీ వారెంట్లమీద రాష్ట్రవ్యాప్తంగా తిప్పడం, ఇలా చేసుకుంటూ పోతున్నారు. తప్పుడు స్టేట్మెంట్లు తీసుకుని, తప్పుడు సాక్షులను సృష్టించి చట్టాన్ని, న్యాయాన్ని అపహాస్యం చేస్తున్నారు. భయపెట్టి, బెదిరించి తప్పుడు వాంగ్మూలం తీసుకుని, సంబంధం లేకపోయినా, చంద్రబాబుగారు టార్గెట్ చేసిన వ్యక్తుల పేర్లను అందులో ఇరికించి, ఆ తప్పుడు వాంగ్మూలం ఆధారంగా వారిని అరెస్టు చేసి, కనీసం కోర్టుల్లో కూడా ప్రవేశపెట్టకుండా కక్షలు తీర్చుకుంటున్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా న్యాయవ్యవస్థలను, చట్టాన్ని అపహాస్యం చేసి మరీ ఈ తంతు కొనసాగిస్తున్నారు. దీన్నొక సంప్రదాయంలా తీసుకు వచ్చారు. ఇందులో కొంతమంది పోలీసు అధికారులు కూడా భాగస్వామ్యం అవుతున్నారు.గౌరవ హైకోర్టు మొట్టికాయలు వేసినా సరే ప్రభుత్వం తీరు, పోలీసుల తీరు మారడంలేదు. సీసీ ఫుటేజీలు సమర్పించమంటే కోర్టుల్లో పోలీసులు కాకమ్మ కబుర్లు చెప్తున్నారు. హెబియస్ కార్పస్ పిటిషన్లలో పోలీసుల తీరును కోర్టు తీవ్రంగా ఆక్షేపించినా వారికి కనువిప్పు రావడంలేదు. అరెస్టుల సమయంలో చట్టవ్యతిరేకంగా నడుకుంటున్నారని ఇప్పటికే హైకోర్టు నిర్ధారణకు వచ్చినా చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గాలు చేసుకుంటూ పోతుంది. అంటే కోర్టులన్నా, న్యాయవ్యవస్థలన్నా వారికి ఖాతరు లేకుండాపోయింది. ఒక నియంతలా రాష్ట్రంలో పాలన చేస్తున్నారు.బీఎన్ఎస్ 111 సెక్షన్ ఇలాంటి కేసులకు వర్తించదని ఇప్పటికే పలుమార్లు హైకోర్టు చెప్పినప్పటికీ బెయిల్ రానివ్వకూడదనే ఏకైక కుట్రతో బీఎన్ఎస్ సెక్షన్ 111 కేసులు పెడుతున్నారు. ఇది అత్యంత దుర్మార్గం, కుట్రపూరితం. ఈ తరహా రాజకీయాలు రాష్ట్రానికి తీవ్ర నష్టం. రేపుకూడా ఇవే సంప్రదాయాలు కొనసాగితే, ఒక్కసారి పరిస్థితులను ఊహించుకోమని హెచ్చరిస్తున్నాం. చట్టాన్ని మీరి, నియమాలను, నిబంధలను ఉల్లంఘించి, న్యాయవ్యవస్థను అపహాస్యం చేస్తూ సాగిస్తున్న అక్రమ అరెస్టుల విషయంలో కచ్చితంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. వారిని మళ్లీ అదే చట్టంముందు నిలబెడతామని చెప్తున్నాం. ఒకవైపు అక్రమ అరెస్టులు చేయిస్తూ మరోవైపు చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ తమ పచ్చ సైకోలను రెచ్చగొడుతూ వారిచేత వ్యక్తిత్వ హననం చేయిస్తూనే ఉన్నారు. పబ్లిక్ లో సోషల్మీడియాను మంచికే వాడుదాం అంటూ బోర్డులు పెట్టిస్తున్నారు, మరోవైపు అదే సోషల్ మీడియా ఇదే పచ్చ సైకోలు రోజూ చెలరేగిపోతున్నారు. మహిళలు, చిన్నారులు, నాయకుల కుటుంబ సభ్యులు ఇలా ప్రతి ఒక్కరినీ కూడా టార్గెట్ చేస్తున్నారు. ముఖ్యంగా మా నాయకుడు వైయస్.జగన్మోహన్రెడ్డిగారి మీద వారి కుటుంబ సభ్యులమీద దుర్మార్గంగా కామెంట్లు చేస్తున్నారు. పోస్టులు పెడుతున్నారు.వారిమీదఫిర్యాదు చేసినా సరే ఇప్పటివరకూ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పోలీసులు కూడా పక్షపాతం వహిస్తూ మా ఫిర్యాదులను తొక్కి పెడుతున్నారు.చంద్రబాబు దుర్మార్గాలు కొనసాగించడానికి కారణాలు లేకపోలేదు. పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది. 9 నెలలు అవుతున్నా, ప్రజలకు జరిగిన మంచి ఏమీకనిపించడంలేదు. వైయస్. జగన్ గారి పాలనలో జరిగిన మంచితో పోల్చిచూస్తే, ఈ ప్రభుత్వ పనితీరు అత్యంత దారుణంగా ఉంది. ఇది ప్రజల్లో బలంగా కనిపిస్తోంది. మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పట్ల, వైయస్.జగన్ నాయకత్వం పట్ల ప్రజల మద్దతు పెరుగుతూ వస్తోంది. ఇటీవల వల్లభనేని వంశీ అరెస్టు సమయంలోనూ, ఆ తర్వాత గుంటూరు మిర్చి యార్డు పర్యటనల సమయంలో కూడా ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. వీటి కేంద్రంగా సోషల్మీడియాలో యాక్టివిటీ పెరగడం సహా, స్వేఛగా అభిప్రాయాలు చెప్పేవారు కూడా ప్రభుత్వ తీరును నిశితంగా విమర్శిస్తున్నారు. ఇది చంద్రబాబులో తీవ్ర ఆగ్రహం తెచ్చిందన్న సమాచారం మాకు వస్తోంది. 9 నెలలుగా అణిచివేతలున్నా స్వఛరేదంగా ఇంత యాక్టివిటీ జరుగు ఒడడంపై చంద్రబాబుగారు ఆగ్రహానికి గురై, మరోమారు అణచివేతకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంట్లో భాగంగానే రెండు రోజులుగా మళ్లీ అరెస్టులు ఊపందుకున్నాయి.ఈ సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న పన్నాగాల్లో భాగస్వాములవుతున్న కొందరు పోలీసులకు తీవ్ర హెచ్చరిక చేస్తున్నాం. చట్టాన్ని అతిక్రమించి, అక్రమంగా వ్యవహరిస్తే న్యాయపరమైన ఇబ్బందుల్లోకి వెళ్లాల్సి ఉంటుంది. ఎవరినీ విడిచిపెట్టేది లేదు. అందరినీ న్యాయస్థానాల ముందు నిలబెడతాం. అక్రమ నిర్బంధాలకు, అక్రమ సెక్షన్లకు దిగితే కోర్టులకు ఈడుస్తాం. ఈ కేసులను ఏ స్థాయికైనా తీసుకెళ్తాం. ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గి బలికావొద్దని పోలీసు అధికారులకు హెచ్చరిస్తున్నాం అని నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.

# జమ్మలమడుగు రైల్వే స్టేషన్ లో రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



**జమ్మలమడుగు పల్లె వెలుగు ఫిబ్రవరి,27** జమ్మలమడుగు రైల్వే స్టేషన్ లో ఈరోజు ఉదయం 5 గంటలకు ఒక గుర్తు తెలియని వ్యక్తి ధర్మవరం ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. తల, మొండెం వేరయ్యాయి

# సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి.

## స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 27 పల్లె వెలుగు** స్మార్ట్ సిటీ నిధులతో అత్యాధునిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో స్మార్ట్ సిటీ నిధులతో గ్రౌండ్ ప్లస్ ఐదు అంతస్థులలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులను ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి గురువారం పరిశీలించారు. ఆయా అంతస్తుల్లో గదుల ఏర్పాటును ప్లాన్ లో క్షుణ?ంగా పరిశీలించారు. తిరుపతి నగరానికే తలమానికంగా నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణ పనులు గడువు లోపు పూర్తి చేయాలని అన్నారు. కార్యాలయంలోని అందరూ విభాగాధిపతులకు గదులు ఉండేలా చూడాలని అన్నారు. కౌన్సిల్ హాల్ ప్రత్యేకంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు. ప్లాన్ లో ఉన్న విధంగానే కొంత ప్రత్యేకంగా నిర్మాణాలు ఉండాలని అన్నారు. కింది భాగంలో పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్లాన్ ను పరిశీలించి పలు మార్పులను సూచించారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులు గడువు లోపు పూర్తి అయ్యేలా అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పని చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ.రవి, ఏఈకాం ప్రతినిధులు బాలాజి, అనిల్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు అన్నారు.

# దేశం గర్వించదగ్గ నేత చంద్రశేఖర్ ఆజాద్.



**పల్లె వెలుగు ఫిబ్రవరి, 27** దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ప్రణాలోదిన గొప్ప దేశభక్తుడు చంద్రశేఖర్ ఆజాద్ అని ఆయన సూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదామని %ాఖీ×% జిల్లా అధ్యక్షులు ఎద్దు.రాహుల్, %ణ్ఖీ×% ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ తెలిపారు.గురువారం నాడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి నీ పురస్కరించుకొని %ణ్ఖీ×% ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు లో స్థానిక కార్యాలయం నందు నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ దేశం గర్వించదగ్గ నేత ఆజాద్ అన్నారు.ఆయన పూర్తి పేరు చంద్రశేఖర్ సీతారాం తివారి అని ఆయన స్వాతంత్ర పోరాటంలో దేశ స్వాతంత్రం కోసం తన పేరులోనే ఆజాద్ అని చేర్చుకొని చంద్రశేఖర్ ఆజాద్ గా పిలువబడుతూ వచ్చాడన్నారు.ఆయన ఉత్తర ప్రదేశ్ లోని మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి కేవలం 30 సంవత్సరాల వయస్సులోనే దేశం కోసం ప్రాణాలను విడిచాడు అన్నారు. స్వాతంత్ర సమరయోధులైన భగత్ సింగ్ రాజు గురు రాంప్రసాద్ బిస్మిల్ లో సహచరుడు అన్నారు.చివరి అంకంలో బ్రిటిష్ సామ్రాజ్యం సైనికులు చుట్టుముట్టి ఆజాద్ ను అంతమొందించాలని బుల్లెట్ల వర్షం కురిపిస్తున్న నా చావు నా చేతుల్లో ఉంది శత్రువుల చేతిలో కాదు అని తుపాకీతో కాల్చుకొని వీర మరణం పొందాడు అన్నారు.అటువంటి గొప్ప దేశ భక్తుడిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం వుంది అన్నారు. దేశం కోసం ప్రాణాలు నేర్పించినటువంటి స్వాతంత్ర సమరయోధులకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసినటువంటి గౌరవం ఇవ్వడం లేదన్నారు. ఆజాద్ పోరాట సూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదామని అన్నారు.కడప ఉక్కు మన హక్కు అని అది ఎవరి భిక్ష కాదని అన్నారు.కరువు,వలసలు నివారణ ఏకైక మార్గం కడప ఉక్కు పరిశ్రమ నే అన్నారు.ఇక్కడ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించక యువత తల్లిదండ్రులకు భారం కలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు అన్నారు.రాబోవు రోజులలో కడప ఉక్కు కోసం పోరాటాలు సాగిస్తామని అందులో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అజయ్,సీఐటీయూ కార్యదర్శి రాఘవ, సభ్యులు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.లికొత్తూరులో అంగరంగ వైభవంగా నాగలింగేశ్వరుని కళ్యాణోత్సవం.



**నంద్యాల జిల్లా:-లిపాణ్యం మండలం ప్రతినిధి:- ఎస్. కొత్తూరు:-ఫిబ్రవరి 27 పల్లె వెలుగు** ప్రముఖ శైవ క్షేత్రం కొత్తూరు సుబ్బరాయిని ఆలయ ప్రాంగణంలో శ్రీ నాగలింగేశ్వరుని కళ్యాణ మహోత్సవం గురువారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామకృష? ఆదేశాల మేరకు అర్చకులు రవి స్వామి నాగేశ్వరయ్య, అభిస్వామి మహాశివరాత్రి పర్వదినములు పురస్కరించుకొని బుధవారం జాగరణ సందర్భంగా శ్రీ నాగ లింగేశ్వర స్వామి వారికి అభిషేకములు అర్చనలు విశేష పూజలు రాత్రి నాలుగు యామములయందు పూజలు లింగోదవేము అనంతర తెల్లవారుజామున శ్రీ పార్వతి సహిత నాగలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని తిలకించిరి, హాజరైన భక్తులందరికీ లడ్డు ప్రసాదములు శేష వస్త్రములు వితరణ చేశారు.

# మహాశివరాత్రి ఉత్సవాల లో భాగంగా భారీగా పట్టుబడిన సారాయి మద్యం కేసులలో ముద్దాయిలను అరెస్టు చేసిన.. జిల్లా ప్రొహిబిషన ఎక్సైజ్ అధికారులు.



**నంద్యాల జిల్లా బ్యూరో :-ఫిబ్రవరి 27 పల్లె వెలుగు**

జిల్లా ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ అధికారి, నంద్యాల ఎస్. రవి కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ సూపరింటెండెంట్, నంద్యాల వి.రాముడు వారి ఆద్వర్యం లో శ్రీశైలం క్షేత్ర శివరాత్రి పర్వదిన బ్రాంహెూత్సవాలలో భాగంగా నంద్యాల్ జిల్లాలోని ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ స్టేషన్లలో గల నిబబ్బందిని కలిపి ఎక్సైజ్ నేరములకు సంబంధించి ఎనోర్స్మెంట్ కొరకు 6 టీములు గా ఏర్పరచడం జరిగింది. మరియు 24 గంటలు అందుబాటులో ఉండేలా కాటేజ్ నెంబర్.60 వద్ద ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి కంట్రోల్ రూమ్ (నెంబర్: 939043271) ను ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీశైలం యాక్షన్ ప్లాన్ లో బాగంగా జిల్లా ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ అధికారి, నంద్యాల్ శ్రీ ఎస్. రవి కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ సూపరింటెండెంట్, నంద్యాల్ వారి ఆధ్వర్యం లో 23.02.2025 నుండి 27.02.2025 వరకు లింగలగట్టు మరియు పలు ప్రదేశాల్లో వాహనాల చెకింగ్ నిర్వహించడంతో పాటుగా ఆత్మకూర్ స్టేషన్ పరిధిలో 2000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంశం చేయడం తో పాటుగా, 5 సారాయి కేసులు నమోదు చేసి అందులో 4 ముద్దాయిలను అరెస్టు చేయడంతో పాటుగా 42 లిటర్ల నాటు సరాయిని సీజ్ చేయడం జరిగింది. వీటితో పాటుగా 3 తెలంగాణకు చెందిన లిక్కర్ కేసులు నమోదు చేసి 3 ముద్దాయిలను అరెస్టు చేసి 10 లీటర్ల ఎన్ డి పి ఎల్ లిక్కర్ ను సీజ్ చేయడం జరిగింది, అలాగే 2 బెల్టు కేసులలో 2 ముద్దాయిలొ అరెస్టు చేసి 4.68 లీటర్ల డిపిఐ లిక్కర్ ను సెయిఖీ చేయదమైనది. ఈ యాక్షన్ ప్లాన్ లో భాగంగా అసిస్టెంట్ ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ సూపరింటెండెంట్, నంద్యాల్ వారి ఆధ్వర్యం లో సాక్షి గణపతి గుడి సమీపంలో 80 తంసప్ మరియు స్ప్రైట్ (250 %ఎశ్రీ%) బాటిల్ లలో నాటు సారాయి నింపి అమ్మకాలు జరుపుతున్న మురాణి పట్టుకు అత్యుత్తమ విధులను నిర్వహించడం జరిగింది.ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ స్టేషన్, నంద్యాల పరిధిలోని మహానంది మరియు ఒంకారం క్షేత్రాలలో శివరత్రి ఉత్సవాలలో భాగంగా ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ స్టేషన్ నేంద్యాల్ సిబ్బంది 2 టింలుగా మారి ద్విచక్రవాహనాలలో పెట్రోలింగ్ చేయడంతో పాటుగా మహానంది. మరియు మిగిలిన మండలలో నవోదయం 2.0 కి సంబందించిన బేనర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగంగా మహానంది మండలంలో 5 గురు పాత సారాయి కేసులలో గల ముద్దాయిలను మహానంది మండల తహసిల్దారు ఎదుట హాజరు పరిచి బైండ్ ఓవర్ చేయదమైనది. అలాగే మహానంది మండలం లో శివరాత్రి ఉత్సవాలలో జరిపిన ఎక్సైజ్ దాడులలో భాంగ మొత్తం 05 కేసులు పెట్టగా, అందులో 1 సారాయి కేసు నమోదు చేసి 1 ముద్దాయిని అరెస్టు చేసి అందులో 05 లీటర్ల నాటు సరాయిని సీజ్ చేయడం జరిగింది. మరియు మిగిలిన బెల్టు కేసులు నమోదు చేసి 4 ముద్దాయిల ని అరెస్టు చేసి అందులో 31 బాటిల్ లను సీజ్ చేయడం జరిగింది. తదుపరి మహానంది మండలం లో గల బుచ్చమ్మతోపు, గాజులపల్లె గ్రామంలో సారాయి నిర్మూలనకి సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించడమ్ జరిగింది.. ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, బనగానపల్లె పరిధిలోని యాగంటి క్షేత్ర శివరత్రి ఉత్సవాలలో భాగంగా ప్రొహిబిషన్ %ఃడ% ఎక్సైజ్ స్టేషన్ నంద్యాల్ సిబ్బంది 3 టి?లుగా మారి బనగానపల్లె మండలంలో 2 పారాయి కేసులు నమోదు చేసి, 2 ముద్దాయిలను అరెస్టు చేసి 20 లీటర్ల నాటు సరాయిన నీజ్ చేయడంతో పాటు గా, 4 ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం కేసులు నమోదు చేసి, 4 ముద్దాయిలను అరెస్టు చేసి 42 బాటిల్ల ఎన్ డి పి ఎల్ లిక్కర్ ను సీజ్ చేయడం జరిగింది.

**ఎస్. రవికుమార్**
**జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, నంద్యాల్**
**8008828467**

# నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

## ఎక్సైజ్ ఎస్ ఐ ఎస్ఎండి జాఫ్రుల్లా

**నందికొట్కూరు ఫిబ్రవరి 27 పల్లె వెలుగు** నాటు సారా కు బానిసలైన వ్యక్తుల కుటుంబ జీవితాలు చాలా దురరేమైనయని,నాటు సారా నిర్మలనకు ప్రతి ఒక్కరి యొక్క సహకారం సమాజంలో ఎంతో ఉందని ప్రజలను అవగాహన చేస్తూ చైతన్యవంతులను చేయావల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎక్సైజ్ ఎస్సై జాఫ్రుల్లా,సిపిడిఓ ఎస్ కోటేశ్వరి అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోనే సమగ్ర శిశు అభివృద్ధి కార్యాలయం నందు ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై జాఫ్రుల్లా అధ్యక్షతన నవోదయం 2.0 నాటు సారా నిర్మూలన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎస్సై జఫ్రుల్లా మాట్లాడుతూ నాటు సారా నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం 2.0 నవోదయం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరి యొక్క సహకారం ఎంతో ఉందన్నారు. గ్రామాలలో నాటు సారా బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు సమగ్ర శిషు అభివృద్ధి సేవా పదాధికారిని మంగ వల్లి, సూపర్వైజర్లు వరలక్ష్మి, వెంకటేశ్వరి, రమణమ్మ మరియు ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కుమారి, పద్మనాభం, శ్వేతా రాణి,వివిధ గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం.

**నందికొట్కూరు ఫిబ్రవరి 27( పల్లె వెలుగు** నందికొట్కూరు మండల పరిధిలోని గురువారం బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి షేక్షావలి ఆధ్వర్యంలో రైతుల పంట పొలాల్లో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళి కృష?, జడ్పీఎన్ఎఫ్ నరేంద్ర, నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ శేఖర్ లు హాజరయ్యారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు రైతుల విశిష్ట సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం పై మరియు పంటలపై వచ్చే చీడపీడ నివారణ, పంట మార్పిడి, ప్లాంటిక్స్ యాప్, వేసవిదుక్కుల వంటి ప్రాధాన్యతమైన అంశాలపై జిల్లా వ్యవసాయ అధికారి వై వి మురళి కృష? రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, జెడ్పిఎన్ఎస్ సిబ్బంది మరియు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# “వైఎస్ఆర్” జిల్లాను నాటుసారా రహితంగా మార్చడమే “నవోదయం 2.0” ధ్యేయం..!



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### నాటుసారా తయారీపై టోల్ ఫ్రీ నెం : 14405 కు కాల్ చేసి సమాచారమివ్వండి

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 27 : పల్లె వెలుగు** వైఎస్ఆర్ జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే.. నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో.. సమూలంగా నటుసారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో... నాటుసారా నిర్మూలనా కార్యక్రమం “నవోదయం 2.0” పై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తోకలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా చుట్టూ చాలా జిల్లాల సరిహద్దు ప్రాంతాలను కలిగి వుండడంతో... ఎనోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత సూక్ష్మ ద ృష్టిని సారించాలన్నారు. నవోదయం 2.0పై డివిజన్, గ్రామస్థాయి సమావేశాలను వచ్చే నెల రోజుల్లోపు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే.. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్త ృత అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై అన్ని అనుబంధ శాఖలు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36 మంది ఐడి ఇక్కర్ తయారీ దారులను.. ఆ వ ృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి.. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబంధిత రాయితీలను, పథకాలను వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే ఏడాది నాటికి జిల్లాను నాటుసారా రహితంగా మార్చే లక్ష్యంగా.. నాటుసారా నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగాలని, సమావేశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో నిర్వహించే సమావేశాలకు ఎస్హెచ్వోలు హాజరు కావాలన్నారు. గుర్తించిన ఏ, బీ, సీ కేటగిరీల గ్రామాలపై ద ృష్టి పెట్టాలని, జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. గతంలో గతంలో నాటుసారా తయారు చేసే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో ఎక్కువగా నాటుసారా తయారీ జరిగే అవకాశాలు ఉన్నాయని.. ప్రస్తుతం మనకున్న నిఘా, ఎనోర్స్ మెంట్ టీములు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో నాటుసారా నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు పోలీసు అనుబంధ శాఖలు.. పారదర్శకంగా, కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, జడ్పి సిఈఓ ఓబులమ్మ, ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, డిఐ పిఆర్వో పి.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శిరివెళ్ళ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా టంబ జమాల్ రాజా

**శిరివెళ్ళ :**-మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా టంబ జమాల్ రాజా గారిని నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. ఈయన శిరివెళ్ళ ఒకటో వార్డుకు చెందిన వారు. శిరివెళ్ళ హెల్పింగ్ హ్యాండ్ సోసైటీ అధ్యక్షులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పుడు శిరివెళ్ళ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమితులయ్యారు. ఈ సందరరేగా టంబ జమాల్ రాజా మాట్లాడుతూ పార్టీ ఆశయాలను పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తీసుకువెళ్లి పార్టీ అభివ ృద్ధికి తోడ్పతానని నాకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ఎన్నిక చేసిన మా నాయకురాలు ఏపీ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు.



టంబ జమాల్ రాజా
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

## మార్చి 1 నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు : ప్రిన్సిపాల్




**శిరివెళ్ల ఫిబ్రవరి 27** : మార్చి 1 వ తేది శనివారం నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్నట్లు జీటిఎంఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ దేవిషెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ పరిధిలోగల జిటిఎంఆర్ జూనియర్ కళాశాల ఎగ్జామ్స్ సెంటర్ గా గత కొన్ని సంవత్సరాలు నుండి కొనసాగుతున్నదని, తమ కళాశాలలో మొదటి సంవత్సరం 115 మంది విద్యార్థిని విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 122 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయబోతున్నట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. మార్చి 1 నుండి 15వ తేదీ వరకు జనరల్ పబ్లిక్ పరీక్షలు,అలాగే మార్చి ఒకటి నుండి 18 వరకు ఒకేషనల్ పరీక్షలు సైతం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ కళాశాలలో పరీక్షా కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, త్రాగునీరు, విద్యుత్తు, ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉంటాయని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఏకాగ్రతతో చదివి ఉత్తమ మార్కులు సాధించాలని ప్రిన్సిపల్ దెవిషెట్టి శ్రీనివాస్ సూచించారు

# రాష్ట్రంలో నియంత్ర పాలన

### ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు వైసీపీ నాయకులపై అక్రమ కేసులు

### పత్రికా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె ఫిబ్రవరి 27పల్లె వెలుగు** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆ వ్యతిరేకతను దారి మళ్లించేందుకు వైసీపీ నాయకులపై, సోషల్ మీడియా అనుచరులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలు పాలు చేస్తున్నారని రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కాకుండా ఒక నియంత పాలన సాగుతున్నదని బనగానపల్లె వైఎస్ఆర్పి మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం ఆయన తన స్వగ ృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించడం జరుగుతుందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించడమే కాకుండా జైలుకు పంపించడం జరిగిందని అన్నారు.నిన్న హైదరాబాదులో గచ్చిబౌలి ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రముఖ సినీ రచయిత, దర్శకుడు అయినటువంటి పోసాని మురళీక ృష్? ను కూడా రెడ్ బుక్కు రాజ్యాంగంలో భాగంగా టిడిపి కార్యకర్తలతో అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన కూడా రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని అమలు చేయడం చంద్రబాబు యొక్క నియంత పాలనకు అద్దం పడుతుందని,. పోసాని మురళీక ృష్? గత నాలుగు నెలల క్రితమే పార్టీలకు స్వస్తి చెబుతున్నానని పత్రిక ప్రకటన ఇవ్వడం కూడా జరిగింది అయితే లోకేష్ కనుసన్నుల్లో నడుస్తున్న రెడ్ బుక్కు రాజ్యాంగంలో భాగంగా టిడిపి నాయకుల ఫిర్యాదుతో అది బట్ట బయలు అయిందని చెప్పారు. చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్న నియంత ృత్వ పాలనపై ఎవరైనా నిలదీస్తే అడిగిన కూడా అక్రమ కేసుల పేరుతో అరెస్టు చేయడం ప్రజాస్వామ్య పాలనలో ఇది రాజ్యాంగ ఖూనీ చేయడమే అని చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీని భూస్థాపితం చేయాలనే లక్ష్యంతోనే చంద్రబాబు నాయుడు పోలీసుల సహాయంతో రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని నడిపించడం జరుగుతుందని చెప్పారు. టార్గెట్ చేయాలనుకున్న వ్యక్తుల మీద భయపెట్టి బెదిరించి తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని సంబంధం లేకపోయినా చంద్రబాబు టార్గెట్ చేసిన వ్యక్తుల పేర్లను అందులో ఇరికించి తప్పుడు వాంగ్మూలాల ఆధారంగా వారిని అరెస్టు చేసి కనీసం కోర్టులో కూడా ప్రవేశపెట్టకుండా కక్షలు తీర్చుకోవడం దేశంలో ఎక్కడా లేని విధంగా న్యాయవ్యవస్థలను చట్టాల్ని అపహస్యం చేయడం జరుగుతుందని దీనికి ఒక సాంప్రదాయం తీసుకురావడమే కాకుండా కొంతమంది పోలీస్ అధికారులను కూడా భాగస్వామ్యం చేయడం ఎంతవరకు సమంజసం అని చెప్పారు. గౌరవ హైకోర్టు కూటమి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన సరే ప్రభుత్వ తీరు, పోలీసుల తీరు మారడం లేదని సీసీ ఫుటీజీలు సమర్పించమంటే కోర్టుల్లో పోలీసులు కాకమ్మ కబుర్లు చెప్పడం జరుగుతుందని చెప్పారు. పోలీసుల తీరును కోర్టు తీవ్రంగా ఆక్షేపించిన వారికి కనిపి రావడం లేదు. అరెస్టుల సమయంలో చట్ట వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని ఇప్పటికే హైకోర్టు నిర్ధారణకు వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గాలు చేసుకుంటూ పోతుంది. కూటమి ప్రభుత్వానికి కోర్టులన్న, న్యాయవ్యవస్థలన్న లెక్కలేదని ఒక నియంత పాలన రాష్ట్రంలో సాగిస్తున్నాడని చెప్పారు. బి ఎన్ ఎస్ ఎస్ 111 సెక్షన్ ఇలాంటి కేసులకు వర్తించదని ఇప్పటికే పలుమార్లు హైకోర్టు చెప్పినప్పటికీ బెయిల్ రానివ్వకూడదని ఏకైక కుట్రతో ఇలాంటి సెక్షన్ల మీద కేసులు పెట్టడం జరుగుతుందని ఇది అత్యంత దుర్మార్గ కుట్రపూరిత చర్య అని చెప్పారు. ఒకవైపు అక్రమ అరెస్టులు చేస్తూ మరోవైపు చంద్రబాబు, లోకేష్ తమ పచ్చ సైకోలను రెచ్చగొడుతూ వారి చేత వ్యక్తిత్వ హననం చేయిస్తూనే ఉన్నాడు. ప్రజల్లో సోషల్ మీడియాను మంచి పనికి ఉపయోగించుకుందాం అంటూనే అదే సోషల్ మీడియాతో వైయస్సార్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళల మీద విక ృత చేష్టలకు తెరలేపడం జరుగుతుందని చెప్పారు. చివరికి మా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద వారి కుటుంబ సభ్యుల మీద కూడా దుర్మార్గంగా కామెంట్లు చేయించడం పోస్టులు పెడుతుండడం వారిమీద ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పోలీసుల యొక్క ధోరణికి అద్దం పడుతుందని అన్నారు .వైయస్సార్ పార్టీ నాయకులు మీద కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి ప్రజల ద ృష్టిని అటువైపు మళ్ళించడం జరుగుతుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఇన్ని కుట్రలు కుతంత్రాలు పన్నుతున్న కూడా వైఎస్ఆర్ పార్టీకి ప్రజల్లో గణనీయమైన మద్దతు పెరుగుతుందని చెప్పారు. రోజు రోజుకి వైఎస్ఆర్ పార్టీకి మద్దతు పెరుగుతుండడంతో మళ్ళీ కక్ష సాధింపు చర్యలకు చంద్రబాబు లోకేష్ లు తెరలెపడం జరుగుతుందని చెప్పారు. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిఎన్ఎస్ఎస్111 సెక్షన్ అమల్లోకి వచ్చిందని అయితే వీటిని అడ్డం పెట్టుకొని వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు వారి కుటుంబ సభ్యులు మాజీ ఎంపీలు వైయస్సార్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు.. అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న పోలీసులకు ప్రత్యక్షంగా కాటసాని రామిరెడ్డి హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించి , అక్రమంగా వ్యవహరించే పోలీసులకు న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తమ పార్టీ అధికారంలోకి వస్తే ఏ ఒక్క అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ,అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న ఏ ఒక్క అధికారిని కూడా విడిచి పెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ అక్రమ కేసులు బనాయిస్తే మాత్రం న్యాయస్థానాలకు వెళ్లి అలాంటి అధికారులను కోర్టులకు ఈడుస్తామని ఘంటాపథంగా చెప్పారు. ప్రభుత్వ వత్తిళ్ళకు తలొగ్గి ఏ అధికారి కూడా బలి కావద్దని అధికారులను కాటసాని రామిరెడ్డి హెచ్చరించారు.



## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

**కర్నూలు, పల్లె వెలుగు** ....రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు అనగా మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపుకు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీచేసినట్లు కర్నూలు సమాచార శాఖ డిఐపీఆర్వో జయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లాలో ప్రస్తుతం ఫిబ్రవరి 28, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు వాలిడిటీ కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారి సంస్థలో పని చేయుచున్న, తొలగించిన జర్నలిస్టుల వివరాలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, కర్నూలు వారి కార్యాలయంలో అందచేయాలని డిఐపీఆర్వో ఆ ప్రకటనలో తెలియజేశారు.

## ఎట్టకేలకు 6 నెలల గౌరవ వేతనం పొందిన మౌజన్లు, ఇమాములు

**అమరావతి .ఫిబ్రవరి 27 .పల్లె వెలుగు** రాష్ట్రంలో ఇమాములు, మౌజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది ఇమాములు,5000 మౌజాన్లకు గౌరవ వేతనాలను చెల్లించేందుకు ఈనెల 18వ తేదీన ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 6 నెలలకు సంబంధించిన గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ పూర్తయినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.6 నెలలకు సంబంధించిన గౌరవ వేతనాన్ని ఇమాములు, మౌజన్లకు చెల్లించడంతో రంజాన్ మాసంకు ముందుగా చంద్రన్న కానుక అందిందన్న ఆనందంలో వారు ఉన్నారని అన్నారు.వారందరి తరఫున సీఎం చంద్రబాబుకు క ృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.



# వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతాం

### ఉమర్ అరబిక్ పాఠశాలను మరల ఎయిడెడ్ పాఠశాలగా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తాం

### ఏపీ స్టేట్ వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**కర్నూలు, .పల్లె వెలుగు** వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.. గురువారం స్థానిక ఉస్మానియా కాలేజ్ రోడ్డు లో ఉన్నటువంటి ఉమర్ అరబిక్ పాఠశాల ప్రాంగణాన్ని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ పరిశీలించి, ప్రెస్ కానారేన్స్ నిర్వహించారు .. ఈ సందరరేగా ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ పూర్వకాలంలో మన పెద్దవాళ్లు ముందుగానే ఆలోచించి రాబోయే రోజులలో కేవలం చదువు మాత్రమే సమాజంలో సమానత్వం తీసుకొని రాగలరని భావించి 102 సంవత్సరాల కిందటే ఈ పాఠశాలను తీసుకొని వచ్చారన్నారు.. చదువును ఉచితంగా ఇస్తే సమాజం బాగుపడుతుందన్నారు.. మహానుభావులు డాక్టర్.అబ్దుల్ హక్ అంజునన్ - ఇ - ఇస్లామియా ఆర్గనైజేషన్ ను స్థాపించారన్నారు.. ఈ ఆర్గనైజేషన్ ద్వారా ఎలిమెంటరీ స్కూల్, హై స్కూల్, యునాని కాలేజ్ లు ఉన్నాయన్నారు.. విద్యారంగంలో గణనీయంగా, సాంకేతిక మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మనం కూడా మార్పు చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు... గతంలో ఇంటర్ అయిపోయిన తర్వాత ఇంజనీరింగ్ లో ఏ బ్రాంచ్ తీసుకోవాలని ఆలోచన చేసేవారని, ఇప్పటి కాలంలో 6 వ తరగతి నుండే పిల్లవాడు ఐఐటి కి వెళ్లాలా ? నీట్ కి వెళ్లాలా ?? అనే లక్ష్యాలను వారి తల్లితండ్రులు వారి పిల్లల చిన్న వయసులోనే నిర్దేశిస్తున్నారన్నారు.. మొన్నటివరకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ సైన్స్ ఇంజనీరింగ్ లు కోర్సు లు టాప్ లో ఉండేవని ఇప్పుడు రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లు వచ్చాయని వంద మంది చేసే పని కేవలం ఒకరు మాత్రమే చేయగలుగుతారన్నారు... ఈ విధంగా మనం కూడా జీవితంలో ట్రెడిషనల్ గా కాకుండా కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. ఈ ఇన్స్టిట్యూషన్ వక్ఫ్ బోర్డు డైరెక్ట్ మేనేజ్మెంట్ లో ఉన్నపటికీ స్కూల్ ను మేనేజ్ చేయడం, చదివిపించడం అనేది మాత్రం అంజునన్ - ఇ - ఇస్లామియా ఆర్గనైజేషన్ చేస్తుందన్నారు.. ఈ పాఠశాల ఎయిడెడ్ పాఠశాల గా ఉండే సందరరేలో పేదరికం పిల్లలు విద్యను అభ్యసించేవారని, తల్లిదండ్రులు పనులకు వెళితే వారి పిల్లలు పాఠశాలకు వెళ్లి అక్కడనే భోజనం చేసేవారని, పిల్లలకు ప్రభుత్వమే ఉచితంగా డ్రస్ లు , పుస్తకాలు ఇచ్చేవారన్నారు.. కానీ గత ప్రభుత్వం నాన్ ఎయిడెడ్ గా చేసినందున పాఠశాలలో చదివే విద్యార్థులకు వచ్చే మిడ్ డే మీల్స్, ఉచిత పుస్తకాలు, స్కూల్ డ్రస్ లు నిలిచిపోయాయని ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులను సైతం ప్రభుత్వానికి సరెండర్ చేశారన్నారు... సంబంధిత విషయాలు అన్నిటిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి ద ృష్టికి తీసుకొని వెళ్ళి ఈ పాఠశాలకు పూర్వపు వైభవం వచ్చేలా తిరిగి ఎయిడెడ్ పాఠశాలగా తీసుకొని వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు..ఇక్కడ విద్యార్థులు ఉర్దూ, పర్షియన్ భాషలను ఏ విధంగా చదువుతున్నారో దానితో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా తేవడానికి ప్రయత్నం చేస్తామన్నారు. గతంలో ఈ పాఠశాలలో 1000 విద్యార్థులు చదివేవారు, ఇప్పుడు ప్రస్తుతం 250 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారని ఈ విద్యార్థులను గణనీయంగా పెంచే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.. మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో మరల ఈ పాఠశాలకు పూర్వపు వైభవం తీసుకొని వస్తామన్నారు. ఈ స్కూల్ కమిటీ వారు ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయాలని కోరియున్నారని, ఇంగ్లీష్ మీడియం పెట్టడం వల్ల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఈ స్కూల్లో చేరే అవకాశం ఉందన్నారు. ఇందుకు గాను వక్ఫ్ బోర్డ్, ప్రభుత్వ సహకారంతో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అందుకొరకు గాను ఈ కమిటీ వారు డిఈఓ కు ప్రతిపాదనలు కూడా ఇవ్వబోతున్నారన్నారు. ప్రత్యేకమైన ఫ్యాకల్టీ ఈ స్కూల్లో ఎవరైతే ఉన్నారో వారు యధాతథంగా వారి పని వారు చేసుకుంటూ ఉండవచ్చు వాళ్లు అరబిక్ నేర్పించుకోవచ్చు, పర్షియన్ నేర్పించుకోవచ్చు, దానికి దీనికి సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వము ద్వారా తెప్పించి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలకు విద్యను అందించాలన్న ఉద్దేశంతో ఆనాటి మహానుభావులు ఇలాంటి ఆర్గనైజేషన్స్ ఏర్పాటు చేశారన్నారు. ఈ పాఠశాలలో చదివి వ్యాపారవేత్తలుగా, పారిశ్రామిక వేతలుగా , ఉన్నత స్థాయిలో ఉన్న వారందరూ పెద్ద మనసుతో ఈ ఇన్స్టిట్యూషన్ ను ఆదుకోవలసిన సమయం వచ్చిందన్నారు. స్థానిక మంత్రివర్యులు కూడా ఇన్స్టిట్యూషన్ అభివ ృద్ధికి తోడ్పడాలని తను కోరుతానని తెలియజేశారు.. అనంతరం పాఠశాల స్టాఫ్ రూమ్, వాష్ రూమ్, తరగతి గదులను పరిశీలించి అక్కడే ఉన్న పేరెంట్స్, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబీహా పర్వీన్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, అంజునన్ - ఇ - ఇస్లామియా ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నారపరెడ్డి

**బనగానపల్లె ఫిబ్రవరి 27 .పల్లె వెలుగు** రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జడ్పీ సీఈవో నారపురెడ్డి తాగునీటి శాఖ మండల అధికారులకు సూచించారు. గురువారం ఆయన మండల పరిషత్ అభివ ృద్ధి కార్యాలయమును తనిఖీ చేశారు అనంతరం మండలం లోని యాగంటిపల్లె, టంగుటూరు, ఔక్ నందు గల సిపిడబ్ల్యూఎస్ లను తనిఖీ చేశారు. ఈ సందరరేగా స్కీముల పనితీరు గ్రామాలకు పైపుల ద్వారా వెళుతున్న నీటిని పరిశీలించారు స్కీముల పనితీరును ఎప్పటికప్పుడు తాగునీటి శాఖ ఇంజనీర్లు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి బి. వి రమణ , ఆర్. డబ్ల్యూ. ఎస్ డి.ఈ మధుసూదన్ , ఏ. ఈ సాయి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివ ృద్ధి విస్తరణ అధికారి బి సతీష్ కుమార్ రెడ్డి పంచాయతీ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.



# బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి శోభ



చాగలమర్రి. ఫిబ్రవరి 27 . పల్లె వెలుగు

నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి శోభ సంతరించుకుంది.ఆలయ అధ్యక్షుడు క ృష?ం శివ ప్రసాద్ మాట్లాడుతూ పూరా?భిషేక సహిత యామ యామ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు , శ్రీ పార్వతీ పరమేశ్వర్ల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పురోహితులుగా కైప వెంకట నరసింహ శాస్త్రి ఆధ్వర్యములో ఉబయదారులుగా కందూరు నాగేష్ కుమార్ ధర్మపత్ని సరోజమ్మ , శశిధర్ ధర్మపత్ని అన్నపూర? , క ృష?ం శివ ప్రసాద్ ధర్మపత్ని అన్నపూర?మ్మ కుటుంబ సభ్యులు కళ్యాణంలో పాల్గొన్నారు.కడప వాస్తవ్యులు సిఎం అవార్డు గ్రహీత ముద్ర డ్యాన్స్ అకాడమీకి ఆధ్వర్యములో పిల్లల భారత నాట్యాలు , కూచిపూడి లాంటి న ృత్యాలు వేసి అలరించారు.అదే విధంగా చాగలమర్రి వాసి సాయి వైష?వి తన కలా న ృత్యంతో అలరించింది.కళ్యాణం అనంతరం గురువారం ఉదయం అల్పాహారం , మధ్యాహ్నం అన్నదానం కమిటీ సభ్యుల



ఆధ్వర్యములో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామీ అన్న సత్ర కమిటీ అధ్యక్షుడు క ృష?ం శివ ప్రసాద్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## నడక వల్ల మనిషికి మానసిక ఉల్లాసం వస్తుంది: డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి





ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 27పల్లె వెలుగు మహా శివరాత్రి పురస్కరించుకొని ఆళ్లగడ్డ పట్టణంలోని శిల్పా నేచర్ హోమ్స్ నందు గురువారం మహిళలకు ఇసుకలో నడక పోటీలు జరిగాయి. ఈ పోటీలకు సుమారు 40 మంది మహిళలు పోటీలలో పాల్గొన్నారు.50 సంవత్సరాల లోపు విభాగం లో మాధురి, షేక్ నశిమూన్, 50సంవత్సరాల పైబడిన విభాగం లో ప్రమీలమ్మ విజేతలుగా నిలిచి బహుమతులందుకున్నారు బహుమతులను డాక్టర్ రాంగోపాల్ రెడ్డి విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమం లో సునీత, సుధ, ఉమ, రాజేశ్వరి మొదలగు వారు ఎంతో ఉచ్చాహంగా పాల్గొన్నారు. అహోబిల ప్రైమ్ నేచర్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్. రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నడక వలన వచ్చే లాభాలు మరియు ఆరోగ్యం కొరకు ఆహారంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలుకువలు గురించి తెలిపారు

# ముగిసిన శ్రీశైలం బ్రహ్మోత్సవాలు



## అభినందనీయం -ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## -విధుల్లో అందరి క ృషి

శ్రీశైలం. ఫిబ్రవరి 27 . పల్లె వెలుగు శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని, విధుల్లో అందరి క ృషి అభినందనీయమని నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అన్నారు.చివరి రోజు రథోత్సవం కన్నుల పండుగగా జరిగిందని నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ తెలిపారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ముఖ్యమైన శైవ క్షేత్రాలతో పాటు, శ్రీశైలం బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అందరూ సమన్వయంతో భక్తుల భద్రత, క్షేమమే లక్ష్యంగా బాగా పని చేసి విజయవంతంగా పూర్తి చేశారన్నారు.



బందోబస్తు విధుల్లో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. హోంగార్డు స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ నిర్విరామంగా క ృషి చేశారన్నారు.





## ఉప కారాగారంలో న్యాయ సహాయ కేంద్రం తనీకి



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 27,పల్లె వెలుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థల కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం ఆళ్లగడ్డ ఉప కారాగార కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన ముద్దాయిలతో మాట్లాడుతూ న్యాయ సహాయ కేంద్రం కారాగారంలోని ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని అన్నారు. అలాగే ఆర్థిక స్తోమత లేని ముద్దాయిలకు అండగా సంస్థ ద్వారా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఏదైనా న్యాయపరమైన సమస్యలు ఉన్న వారు ఈ సహాయ కేంద్రం ద్వారా సహాయాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు. అనంతరం కారాగారాన్ని సందర్శించి అబ్బాయిల కేసులకు సంబంధించి వాయిదా వివరాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ కేంద్రం న్యాయవాది ఎస్ షాహినా బేగం, ఉప కారాగార అధికారి సుబ్బయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమర్థ్యాని, సాధనలని, సాధికారత పై అవగాహన సదస్సు



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27 . పల్లె వెలుగు :శాంతిరం కళాశాల యందు మహిళల సమర్థ్యని,సాధనలని,సాధికారతను ప్రదర్శించే ఆర్ట్ "అనే అంశం పై అవగాహన పెంచేందుకు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ విభాగం కోఆర్డినేటర్ మిస్.వి.నాగమణి,ఒక రోజు పోటీ ని గర్ల్ స్టూడెంట్స్ కి నిర్వహించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డా . ఎం . వి . సుబ్రహ్మణ్యం ఆమోదం తో స్టూడెంట్ బ్రాంచ్ తరుపున, ఈ ప్రోగ్రాం ని నిర్వహించటం జరిగింది.ప్రోగ్రాం కి అమ్మాయిలు హాజరు అయి ఆడవారి పార్థభని ఆర్ట్ రూపం లో చిత్రికరించారు.ఈ ప్రోగ్రాం ని విజయవంతంగా కోఆర్డినేటర్ మిస్.వి.నాగమణి విజయవంతంగా పూర్తి చేసారు.ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సుబ్రహ్మణ్యం , ఇటువంటి కార్యక్రమాలు జరిపించటం వల్ల మహిళా సాధికారత మరింత పెరుగుతుంది అని అయన తెలిపారు.



## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్









నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 27 . పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తన పర్యటనలో భాగంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రివర్యులు నశ్యం మహ్మద్ ఫరుక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ గా షేక్ అబ్దుల్ అజిజ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత నంద్యాలకు తొలిసారి విచ్చేసిన సందరరేగా నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా ఇమాముల సంఘం నాయకులు ముస్లిం మైనారిటీల సమస్యలను రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మరియు షేక్ అబ్దుల్ అజిజ్ ద ృష్టికి తీసుకువచ్చారు. మస్జీద్ నందు విధులు నిర్వహిస్తున్న ఇమాముల మౌజన్ల గౌరవేతనం, ముస్లిం మైనారిటీల విద్య, ఉపాధి అవకాశాలు, వక్ఫ్ భూముల పరిరక్షణ, మసీదుల అభివ ృద్ధి వంటి కీలక అంశాలపై చర్చించారు.ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు అలాగే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూముల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ముస్లిం మైనారిటీల నాయకులు, ఇమామ్‌లు, టిడిపి కౌన్సిలర్లు , టిడిపి నాయకులు వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దద్దనాల చెరువుకు ఎత్తిపోతల కింద నీరు

### సొంత నిధులు ఖర్చు చేసి నీళ్లు తెప్పించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె ఫిబ్రవరి 27 పల్లె వెలుగు బనగానపల్లె సమీపంలో 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న దద్దనాల చెరువు (జూరే రు ఎత్తిపోతల పథకం ) ప్రాజెక్టు కు స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ. జనార్దన్ రెడ్డి సొంత నిధుల తో ఎస్ఆర్బిసి కాలువ ద్వారా మోటర్లు పైపులైన్లు వేసి నాలుగు మోటార్లకు 25లక్షలకు పైగా ఖర్చు చేసి నీళ్లు ఇవ్వడం వలన 10గ్రామాల ప్రజలకు త్రాగునీరు , రైతులకు సాగునీరు అందుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయకులు అన్నారు గురువారం అయన మాట్లాడుతూ, ఎత్తిపోతల పథకం ద్వారా దద్దనాల ప్రాజెక్టుకు నీళ్లు తెప్పించిన బీసీ జనార్దన్ రెడ్డి కి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నంద్యాల జిల్లా సమితి ధన్యవాదాలు తెలియజేస్తుందని అన్నారు , ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎ. సుబ్బారెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, జి.సంజీవులు, మండల సహాయ కార్యదర్శులు, ఏ. శివయ్య, బాలక ృష? తదితరులు పాల్గొన్నారు



## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 పల్లె వెలుగు గురువారం కొత్త గూడ మండలం గుండం గ్రామంలో శివరాత్రి వేడుకల సందరరేగా శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఈ సందరరేగా మాట్లాడుతూ చిన్న చిన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివ ృద్ధి లోకి తీసుకువస్తాం అని భక్తులకు ఇబ్బందులూ లేకుండా చేస్తామని మంత్రి గారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేయరా?






కుప్పం, ఫిబ్రవరి 27 పల్లె వెలుగు చిత్తూరు జిల్లా కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. ప్రతినిత్యం వందలాదిమంది రోగులు ఆసుపత్రికి వచ్చి పోతుంటారు. అయితే కుప్పం వంద పడకల ఆసుపత్రి ప్రాంగణం అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో విష సర్పాలు తిరుగుతోందని ఆసుపత్రికి వచ్చే రోగులు వాపోతున్నారు. వీటిని పట్టించుకోకుండా అధికారులు వ్యవహరించడం చాలా దారుణమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆసుపత్రి ప్రాంగణంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



# జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా ప్రణాళిక బద్ధ చర్యలు చేపట్టాలి.








## నీటి వనరులను గుర్తించి శాశ్విత నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప– చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 27 పల్లె వెలుగు :– జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా ప్రణాళిక బద్ధ చర్యలు చేపట్టాలని, గ్రామ, పట్టణ ప్రాంతాల్లో నీటి సమస్య రాకుండా నీటి వనరులను గుర్తించి శాశ్విత నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు త్రాగునీటి పై ఇర్రిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తుగా నే ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో నీటివనరులను గుర్తించి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత లేకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శాస్విత, దీరెకాలికంగా నీటి సమస్య పరిష్కారానికి ఇర్రిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులు సాంకేతిక పరగంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఎక్కడ కూడా నీటి సరఫరాకు ఇబ్బందులు ఉంటే వెంటనే బోర్లు, మోటార్లు, పైప్ మరమ్మతులు, తదితర మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నీటి సరఫరా సమయ వెళలను నిర్దేశించి నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఆయా పనులకు సంబంధించి వెంటనే ప్రతిపాదనలు చేసి సాంకేతిక పరమైన ప్రణాళిక తో పనులు చేపట్టాలని అన్నారు.

జిల్లాలో నీటి వనరులను గుర్తించి, అన్ని ప్రాజెక్టు లలో నీరు ఎంత నిల్వ ఉందని, వేసవిలో నీరు కొరత లేకుండా సరిపోయేందుకు చర్యలు చేపట్టాలని, ప్రజలు ఎక్కడ కూడా నీరు లేదని చెప్పారని అన్నారు. అలాగే నీటిని పొదుపుగా వాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి పై ఇర్రిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులు సమన్వయం తో పని చేసి జిల్లాలో నీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ ఏడుకొండలు, ఇర్రిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ బాక్స్ లకు పటిష్టమైన భద్రత కల్పించాలి







## – జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఏలూరు సి. ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బ్యాలెట్ బాక్స్ ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 27: పల్లె వెలుగు ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లకు పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సి.ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను గురువారం సాయంత్రం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి ఆరు జిల్లాలలో పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిందని, అనంతరం బ్యాలెట్ బాక్సులు ఏలూరు లోని కౌంటింగ్ సెంటర్ కి చేరుకుంటాయని, మార్చి మూడో తేదీన కౌంటింగ్ జరగనున్న ద ృష్ట్యా అప్పటివరకు స్ట్రాంగ్ రూములలో బ్యాలెట్ బాక్స్ లకు పటిష్టమైన భద్రత కల్పించాలన్నారు. మార్చి 3 తేదీ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. బ్యాలెట్ బాక్స్ ల స్వీకరణ కేంద్రంలోని సిబ్బంది బ్యాలెట్ బాక్స్ ల స్వీకరణ సమయంలో బాక్స్ లకు ఉన్న సీళ్లను నిశితంగా పరిశీలించాలని అనంతరం స్ట్రాంగ్ రూమ్ సిబ్బంది వాటిని నిర్దేశించిన ప్రదేశంలో చేర్చాలన్నారు. బ్యాలెట్ బాక్సులు అందించేందుకు పోలింగ్ స్టేషన్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటర్లలో సిబ్బంది వారికి కేటాయించిన బ్యాలెట్ బాక్సులను మాత్రమే తీసుకోవాలన్నారు. ఇందుకోసం హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సుల స్వీకరణ కేంద్రంలో సిబ్బందికి అవసరమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, ఆహారం, అల్పాహారాలను ఎప్పటికప్పుడు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆహారం, అల్పాహారం తయారీ ప్రదేశంలో అగ్ని ప్రమాద నియంత్రణకు ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని, పారిశుద్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం కౌంటింగ్ కేంద్రంలో భద్రతకు ఏర్పాటుచేసిన సిసి పర్యవేక్షణ కేంద్రాన్ని, కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాటుచేసిన టేబుళ్ల ఏర్పాట్లను కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓలు అచ్యుత్, అంబరీష్, రమణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, ప్రభ ృతులు పాల్గొన్నారు


# ఒకే రోజు వెయ్యి కోట్ల అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు



మార్చి 2వ తేదీన వనపర్తి రానున్న ముఖ్యమంత్రి ఏర్పాట్లను పరిశీలించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, మల్లు రవి

విలేకరుల సమావేశంలో మాట్లాడిన మంత్రి జూపల్లి ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి 2వ తేదీన వనపర్తికి వస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల ఏర్పాట్లను గురువారం ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మేఘారెడ్డి లు సభ స్థలాలను పరిశీలించారు. మొదటగా హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన వారు అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభాస్థలి, జూనియర్ కాలేజీ ఆవరణలో ఏర్పాటుచేసే శంకుస్థాపనల ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు. 14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివ ృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు. మార్చి 2 తేదీ నాడు రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలు చేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో, శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్, జూనియర్ కళశాల అభివ ృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ... సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివ ృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నాం ్నారు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారు. ఎస్ఎల్బీసీ పై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ ఎస్ పార్టీకి లేదని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి క ృషా?రావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు తూడి మెగారెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి లతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడారు. మార్చ్ 2వ తేదీన వనపర్తి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని సుమారు రూ 721 కోట్ల అంచనా వ్యయంతో అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. సీఎం పర్యటనను కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసే విజయవంతం చేయాలని కోరారు. ఎస్ఎల్బీసీ స్వరంగంలో జరిగిన దురెటన దురద ృష్టకరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత ృత్వంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిరంతరం సాగునీటి ప్రాజెక్టు అధికారులతో విపత్తు నివారణ సంస్థల సమన్వయంతో ప్రమా దంలో చిక్కుకపోయినా కూలీలను వెలికి తీసే ప్రయ త్నాలు కొనసా గుతున్నాయన్నారు. రెస్యు ఆపరేష న్ చేసే క్రమంలో పరిస్థితు లు అనుకూలించటం లేదని ఇబ్బంది కరమైన పరిస్థితుల ఎదురవడం తో సహాయక చర్యలు చేపట్టెందు కు విపత్తు బ ృందం వెళ్లలేని పరిస్థితిలో లేదన్నారు. అందుకు నీటిని, బురదను బయటకు తరలించే ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేసి ఆపరేషన్ పూర్తి చేస్తామని చేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కేటీఆర్, ఎస్ఎల్బీసీ పై మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో సుమారు అరవై లక్షల కోట్లు ప్రజల పై అప్పు మోపి ఎస్ఎల్ బిసి ప్రాజెక్టు పనులను పూర్తి చేయలేని మీరు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేయడం ద్వారా వెనుకబడిన ప్రాంతమైన నల్గొండ ప్రజలకు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు త్రాగునీరు అందించే ప్రయత్నం మొదలుపెడితే కాంగ్రెస్ ఎక్కడ పేరు వస్తుందన్న అక్కస్సుతో కాంగ్రెస్ పార్టీపై టిఆర్ఎస్ నాయకులు బట్ట కాల్చి మీద వేసే ధోరణిని ప్రదర్శిస్తున్నా రన్నారు. కొండగట్టు ప్రాజెక్ట్ పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులలోని దురెటనలు జరిగినప్పుడు మాజీ సీఎం సీఎం కేసీఆర్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ప్రాజెక్టులు తట్టు కూడా చూడలేదని కానీ సీఎం రేవంత్ రెడ్డి దురెటన జరిగిన వెంటనే మంత్రులను పురమాయించి ప్రాజెక్టులకు పంపి అక్కడ స్థితిగతులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్, లంకల గోవర్ధన్, తైలం శంకర్, పట్టణ అధ్యక్షుడు, చీర్ల చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్, పుట్టపాకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



| S.No | Programme | Values Cr |
|---|---|---|
| 1 | Venkatewshwara Swamy Temple Visit & Laying of Foundation for Temple Development Works | 1 |
| 2 | Laying of foundation Stone for GGH, Wanaparthy building | 257 |
| 3 | Laying of foundation Stone for Young India Integrated Residential School | 200 |
| 4 | Laying of foundation stone for new building ZPHS (B) Wanaparthy and Junior College | 60 |
| 5 | Laying of foundation stone for new building IT Towers Wanaparthy | 22 |
| 6 | Laying of foundation stone for New Court Complex Wanaparthy | 81 |
| 7 | Laying of foundation stone for 30 Beded Hospital for Pebbair (M), Wanaparthy | 10 |
| 8 | Laying of foundation stone for BT Road Rajanagaram to Peddamandadi, Wanaparthy | 40 |
| 9 | Laying of foundation stone for ST Habitation Works for Wanaparthy Constituency | 10 |
| 10 | Laying of foundation stone for CRR Roads for Wanaparthy Constituency | 40 |
| | Total | 721 CR |



# యాగంటిలో 1 న శివదీక్ష విరమణ

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



బనగానపల్లె ఫిబ్రవరి 27 పల్లె వెలుగు ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో మార్చి ఒకటవ తారీఖున తన శివ దీక్ష విరమణ ఉంటుందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రామ భూపాల్ రెడ్డి తెలిపారు. ఆయన సతీసమేతంగా యాగంటికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారిని దర్శించుకున్న కాటసాని రామభూపాల రెడ్డి దంపతులు స్వామి,అమ్మవార్లకు బంగారు ధారపాత్ర, వెండి హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కఠోరనియమాలతో గత 40 రోజులుగా పాటిస్తున్న యాగంటి శివదీక్ష మాలవిసర్జన మార్చి 1 చేసి దీక్ష విరమిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం పాతపాడు ముఖద్వారం నుంచి పాదయాత్రగా బయలుదేరి యాగంటి దేవస్థానం చేరుకుని దేవస్థానంలో మాల విసర్జన చేపడుతామని ఆయన అన్నారు. గత మండల కాలంగా దీక్ష పాటించి మాల విసర్జనచేసే శివ స్వాములకు శ్రీ ఉమామహేశ్వర నిత్య అన్నదాన సంస్థ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రమాదవశాత్తునీటి తొట్టిలో పడి చిన్నారి మ ృతి



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 27పల్లె వెలుగు : మండలంలోని రెడ్డిపల్లె గ్రామంలో నీటి తొట్టిలో పడి ఏడాది చిన్నారి మ ృతి చెందిన సంఘటన పలువురిని కన్నీరు తెప్పించింది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన చిన్న రాయుడు, నీరజ దంపతులకు ఇద్దరు కుమారులు వీరిలో చిన్న కుమారుడు సూర్య(1) కు ఏడాది వయస్సు ఉంది. తల్లిదండ్రులు ఇంటిదగ్గర పనులు చేసుకుంటూ ఉండగా చిన్నారి సూర్య ఆడుకుంటూ నీటి తొట్టి లో పడి ఊపిరి ఆడక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. చిన్నారి మ ృతి చెందడంతో తల్లిదండ్రులు దుఃఖంతో విలపించారు. చిన్నారి మ ృతి చెందడంతోగ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# మార్చి 2న రాష్ట ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చెయ్యాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,





పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐడిఒసి సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ... మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని, పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రారంభోత్సవాలకు శిలా ఫలకాల ఏర్పాటు, బహిరంగ సభకు కావలసిన ఏర్పాట్లను చర్చించారు. బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీరు బాధ్యతలను మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు.అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో, జిల్లాలో జరిగిన వివిధ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన – ప్రగతి బాట కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగించనున్న నేపథ్యంలో మహిళా సమాఖ్య, మెప్మ మహిళలను సభాస్థలికి సురక్షితంగా తరలించి తిరిగి వారి ఇళ్లకు పంపించడానికి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. మండలాల వారీగా బస్సులు కేటాయించడం జరిగిందని సభకు వచ్చే వారికి భోజనం, మంచినీరు, మజ్జిగ వంటి కనీస సౌకర్యాలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి సంచిత్ గంగ్వార్, యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్ కు చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ



కేసముద్రం, ఫిబ్రవరి 27 పల్లె వెలుగు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండారు శ్రీను ఇటీవల పక్షవాతం బారిన పడి వరంగల్ హాస్పిటల్ నుండి ఇంటికి తిరిగి రాగా గురువారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఇకనుండి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఫిజియోథెరపీ ద్వారా త్వరగా కోలుకుంటావని, అన్ని విధాల తమ సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చీకటి కిరణ్, బండారు గోపి, పబ్బతి సారంగం, మోరపాక యాకస్వామి, రేగుల వెంకటరమణ, ఎసల్ల సత్యనారాయణ, చాగంటి శ్రీను, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# 9 గంటల పాటు పోసాని కృష్ణమురళిని ప్రశ్నించిన పోలీసులు

ప్రముఖ సినీ నటుడు పోసాని క ృష?మురళి విచారణ ముగిసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ఆధ్వర్యంలో సుమారు 9 గంటల పాటు పోసానిని విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేసే ప్రయత్నం చేసినట్లు సమాచారం. విచారణ అనంతరం పోలీస్ స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రైల్వే కోడూరు కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. పోసాని క ృష?మురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిన్న హైదరాబాద్‌లో అరెస్టు చేసి, ఆంధ్రప్రదేశ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

# గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం.







## గోవిందహళ్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, దంతనూర్ గ్రామంలో 78 లక్షల నిధులతో డ్రైనేజీలు, సిసి రోడ్లు భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ అధిష్టానం లోకి వచ్చిన తరువాత మిత్తి కట్టుకుంటూ ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం లోని గోవిందహళ్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. ఒక్క గోవిందహళ్లి గ్రామంలోనే రైతులకు 58 లక్షల 75, 312 రూపాయల రుణమాఫీ చేసామని, 100 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 102 కుటుంబాలకు 500 లకే సబ్సిడీ సిలిండర్, 35 మంది కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించబోతున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ హామీలు నెరవేర్చమని, దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని విధంగా రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, 500 బోనస్ రైతుల అకౌంట్లలో వేశామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేనిది ఒక్క సంవత్సరం లో చేసి చూపించామన్నారు. గత ప్రభుత్వం గోవిందహళ్లి గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వలేదని, రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం చిప్ప చేతికిచ్చిందని, అయినా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, గ్రామాల అభివృద్ధికి సంబంధించిన నిధులను కాళేశ్వరం కు మళ్ళించి, లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే సంవత్సరానికి కూలిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా పనిచేస్తుందన్నారు, బిఆర్ఎస్ పదేళ్ల పాలన లో దంతనూరు గ్రామంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, గ్రామాలలో అభివృద్ధి పడకేసిందన్నారు. ఒకవైపు బిఆర్ఎస్ చేసిన అప్పులకు.. మిత్తిలు కట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు 78 లక్షల నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని ఆయన అన్నారు. అనంతరం దంతనూర్ గ్రామంలో 78 లక్షల నిధులతో డ్రైనేజీలు, సిసి రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిసి నాగన్న, వడ్డే వెంకటేష్, తిరుపతయ్య, కూర్మయ్య, నాగన్న, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు...



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 27 పల్లె వెలుగు రుద్రవరం మండల కేంద్రంలోని శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి దేవస్థానం నందు గురువారం మాఘమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. గురువారం సాయంత్రం స్వామివారిని వేద పండితుడు వారణాశి గోపి శర్మ ప్రత్యేకంగా అలంకరించి, ఆకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కర్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్త బృందం ప్రసాద వితరణ మరియు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# కంది పూత దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి



కొత్తపల్లి:పల్లె వెలుగు కంది పంటలో పూత దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారిణి హేమలత అన్నారు. గురువారం కొక్కెరంచ, దుద్యాల గ్రామాలలో, కందిపంటలో పొలంపిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట పూత దశలో ఉన్నందున వచ్చే మచ్చల పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మచ్చల పురుగు నివారణకు నోవాల్యూరాన్, ఇండాక్సా కార్బ్, స్పైనోసాడ్ పురుగుల మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని సూచించారు. పాడి పంటలు మాసాంతపు పత్రిక కొరకు రైతులు సంవత్సరం చందా రూ.300 చెల్లించి ప్రతి నెల మ్యాగజైన్ పొందవలెనని రైతులకు చెప్పారు. ఇందులో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం, నూతన వంగడాలు, పంటల యాజమాన్య పద్ధతులు ఉంటాయని అన్నారు. అదేవిధంగా సొంత భూమి కలిగిన రైతులు రైతువిశిష్ట సంఖ్య పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.మహేష్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో ప్రమాదంలో కార్మికుల ప్రాణాలు.



## మంత్రులకు పర్యాటక కేంద్రంగా మారిన ఎస్ఎల్బిసి టన్నెల్. ఎస్ఎల్బిసి టన్నెల్ సందర్శనకు అనుమతి నిరాకరణ రోడ్డుపై మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి బైఠాయించి నిరసన.

పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎస్ఎల్బిసి టన్నెల్ ప్రమాద స్థలిని పరిశీలించడానికి వెళ్లిన బిఆర్ఎస్ బృందాన్ని అడ్డుకోవడంతో హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్. లక్ష్మారెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో అమాయకులైన 8మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని వారి పట్ల కుటుంబ సభ్యులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు టన్నెల్ లో చిక్కుకొని 6రోజులు గడుస్తున్న సహాయక చర్యలు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సహాయక చర్యల కోసం ఎన్డిఆర్ఎఫ్, రైల్వే, సింగరేణి, నేవి బృందాలు అక్కడికి చేరుకున్న వాటిని సమన్వయం చేసే తెలివి తేటలు, సామర్థ్యం ప్రభుత్వంతో లేకపోవడంతో ఆ బృందాలు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఉత్తమ కుమార్ మాటలు సిగ్గుచేటు. తమ నిస్సహాయతను బిఆర్ఎస్ పార్టీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలపడాని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు. ఎస్ఎల్బిసి టన్నెల్ పనులు బిఆర్ఎస్ చేపట్టలేదని మంత్రి వ్యాఖ్యనిచడాని నిరంజన్ రెడ్డి ఖండిస్తూ కాంగ్రెస్ పాలనలో 3300మీటర్లు తవ్వితే మా హయాములో కరోన వచ్చిన 3600మీటర్ల టన్నెల్ సమర్థవంతంగా కెసిఆర్ త్రవించారని అన్నారు. మంత్రులు రోజు ఉదయం, సాయంత్రం అక్కడికి వచ్చి కేవలం ప్రెస్ మీట్లకు హాజరై ఒక పర్యాటక కేంద్రానికి వచ్చినట్లు రావడాని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు. సహాయక బృందాలను అభినందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. కార్మికుల ప్రాణాలు కాపాడడానికి నిరంతరం కృషి చేస్తున్న ఎన్డిఆర్ఎఫ్, రైల్వే, నేవి, సింగరేణి బృందాలను వారు చేపడుతున్న చర్యలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ప్రాణాలు కాపాడాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.




# వైభవంగా సంగమేశ్వరుడి కళ్యాణం మహోత్సవం

## -సప్తనదుల్లో పుణ్యస్నాలుచేసి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు
## -భక్తులతో కిటకిటలాడిన సంగమేశ్వరాలయం



కొత్తపల్లి: పల్లె వెలుగు సప్తనది సంగమ ప్రాంతంలో వెలసిన ప్రాచీన సంగమేశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఎగువ పుష్కరఘాట్ ఉమామహేశ్వరాలయ ప్రాంగణంలో శ్రీలలితా సంగమేశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆయల అర్చకులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిగింది. ముందుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు సంగమేశ్వరాలయాన్ని చేరుకొన్నారు. అక్కడు సప్తనదుల సంగమ ప్రాంతంలోని కృష్ణా?నది జలాలో భక్తులు పుణ్నస్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ వేద మంత్రోశ్చరణల మధ్య, శాస్త్రోంగా, విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించడంతో కళ్యాణ తంతు కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు కళ్యాణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. దేవతా మూర్తుల విగ్రహాలను పట్టువస్త్రాలతో అలంకరించి ఒడిబియ్యం, జిలకర్ర బెల్లం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లలితా సంగమేశ్వరస్వామి వార్ల విగ్రహాలకు మాంగళ్యధారణ కార్యక్రమం, తలంబ్రాల కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణ ఘట్టాన్ని పూర్తిచేశారు. భక్తులు సుదూర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఈ కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వీక్షించారు. దీంతో సంగమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది.

# అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

## మార్చి 2 న వనపర్తిలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటన



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి జిల్లా సహా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని వారి నివాసంలో గురువారం కలిసి వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు. చిన్నారెడ్డి అందజేసిన వినతి పత్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిపై నిర?యం తీసుకుంటానని చిన్నారెడ్డికి హామీనిచ్చారు. మార్చి 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వనపర్తిలో పర్యటించనున్నట్లు జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తిలో తనతోపాటు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులతో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారని, ఆ తరువాత వనపర్తి జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలలో పాల్గొని అనంతరం జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతారని జిల్లెల చిన్నారెడ్డి వివరించారు.

# వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవంలో

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,,,






నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 27 మహాశివరాత్రి సందర్భంగా నందవరం మండలం గురజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో దర్శించుకుని హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పూలతో అందగా ముస్తాబు చేసిన రథంలో రామలింగేశ్వర స్వామిని ప్రతిషి'ంచి ఊరేగించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలింగేశ్వరుడి కృపతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ శాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్ని వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, సీఐ మధుసూదన్ , ఎస్సై శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ రాముడు, కానిస్టేబుల్స్ ఈరన్న, వీరేష్, హనుమంతు, దాస్ , మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్, క్లస్టర్ ఇంచార్జి కాసింవళి, రైస్ మిల్ నారాయణరెడ్డి, సోమల గూడూరు వెంకటరామిరెడ్డి, శివారెడ్డి, రాయచోటే రామకృషా?రెడ్డి, దేవాదాయ శాఖ నిర్వాహన అధికారి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్





ములుగు రామప్ప పల్లె వెలుగు ఫిబ్రవరి 27

వెంకటాపూర్ మండలంలో గురువారం మృతుల కుటుంబాలను పరామర్శ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షుడు.అబ్బ గోపాల్ రెడ్డి నానమ్మ గారైన అబ్బ రాజమ్మ 106 సంవత్సరాల శతాధి వృద్ధురాలు మృతి చెందగా ఆమె కుటుంబాన్ని సందర్శించి పరామర్శించ డం జరిగింది అదే గ్రామానికి చెందిన సొల్లేటి నర్సిరెడ్డి మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా సందర్శించి పరామర్శించడం జ రిగింది ములుగు మండలం బరిగలపల్లి గ్రామస్తులు బరిగల సాంబయ్య 77 వయసు గల వృద్ధుడు గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించడంఅయినది ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి.మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి మాజీ ఎంపీటీసీ లు పోశాల అనిత వీరమల్లు దగ్గు ప్రభాకర్ గాజుల శ్రీనివాస సీనియర్ నాయకులు చంటి భద్రయ్య . ఎండి అలీ మియా.గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ సోషల్ మీడియా ఇంచార్జ్ చిగురు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

### 23 ఏళ్లలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు అత్యంత చెత్త రికార్డు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిచ్చిన పాకిస్థాన్ లీగ్ దశలోనే టోర్నీ నుండి నిష్క్రమించింది. కివీస్‌తో 60 పరుగుల తేడాతో, భారత్‌తో ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ రోజు బంగ్లాదేశ్‌తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండా నిష్క్రమించింది. 1996 ప్రపంచ కప్ తర్వాత ఐసీసీ ఈవెంట్‌కు పాకిస్థాన్ ఆతిథ్యమివ్వడం ఇదే తొలిసారి. సుమారు మూడు దశాబ్దాల తర్వాత ఆతిథ్యమిచ్చిన ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో మ్యాచ్‌లేవీ గెలవకుండా అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకుంది. గత 23 ఏళ్లలో ఐసీసీ టోర్నమెంటుకు ఆతిథ్యమిస్తూ ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించని జట్టు పాకిస్థాన్ కావడం గమనార్హం.

# కమనీయం.. మహానందీశ్వరుడి కళ్యాణం.



మహానంది ఫిబ్రవరి 27పల్లె వెలుగు – మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానందీశ్వరుడు దంపతులకు కళ్యాణోత్సవాన్ని కనులు పండువగా నిర్వహించారు.గురువారం తెల్లవారుజామున 4 గంటల వేద పండితులు వేదమంత్రోత్సవాలనుతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.వేలాదిమంది భక్తజనం మధ్య నూతన వధూవరులైన మహానందీశ్వరుని దంపతులు ముత్యాల తలంబ్రాలతో మురిసిపోయారు.ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, కళ్యాణం దాతలు ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని,పండిత,అర్చక బ ృందం ముందుగా నూతన వధూవరులకు అలంకారణమండపం నుంచి తీసుకొని వచ్చి రాజగోపురం ముందు ఎదుర్కోళ్ల ఉత్సవం చేపట్టారు.అనంతరం కళ్యాణ వేదిక వద్ద గణపతి పూజ,పుణ్యహవచన, మాంగళ్య ధారణ పూజలు చేపట్టారు.వరుడు మహానందీశ్వరుని తరుపున గుండుపాపల,గుండంపాడుకు చెందిన పెళ్ళి పెద్దలు నిశ్చితార్థం జరిపి ఆలయం నుండి వస్త్ర,పుష్ప,ఫల,తాంబూల,సహితముగా,ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలతో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి, దంపతులతో పాటు కళ్యాణ దాతలైన వెంకయ్య చౌదరి జయలక్ష్మి దంపతులు, ఢిల్లీ మాధవ రెడ్డి,స్వరూప దంపతులు, ఆర్డీవో దంపతులు వేద,వాద్య ఘోషలతో భక్తుల



శివపంచాక్షరీ హెూరులో ఎదురు కోళ్ళు జరుపుకుని కళ్యాణ మంటపం చేరుకుని గణపతి పూజ పుణ్యాహవాచనం,పీఠార్చన,కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, కన్యాదానం చేశారు.శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల కళ్యాణ మహెూత్సవం తెల్లవారుజామున 3.30 నుండి 6.30 వరకు మూడు గంటల పాటు వైభవంగా జరిగింది.

# రైతు బాగుంటే దేశం బాగుంటుంది.

## ఎద్దుల పోటీలను ప్రారంభించిన రాష్ట మంత్రి ఎన్ఎండి ఫరూక్.



మహానంది, ఫిబ్రవరి 27 పల్లె వెలుగు – రైతు బాగుంటనే దేశం బాగుంటుందని రైతు సమస్యల కోసం నిరంతరం క ృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖా మంత్రి ఎన్ ఎమ్ ఎండీ అన్నారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని మహానందిలో గురువారం రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల యజమానులను ప్రోత్సహించేందుకే రాష్ట్రస్థాయి రైతు సంబరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఎద్దుల పోటీలు కేవలం సంప్రదాయ క్రీడ మాత్రమే కాకుండా,రైతులకు మరియు పశుసంవర్ధక రంగానికి మద్దతునందించే గొప్ప కార్యక్రమని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు,ఈ పోటీలు వ్యవసాయాన్ని, ఆరోగ్యవంతమైన పశుపోషణను, రైతుల ఆసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు.గ్రామీణ సంప్రదాయాలను, రైతుల అభివ ృద్ధిని, పశుసంవర్ధకాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో కొట్టాల శివ నాగిరెడ్డి , మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని ,కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి ,అడ్వకేట్ మిట్నాల రాజేశ్వర్ రెడ్డి , కొట్టాల రాజేష్ ,నరాల మౌళీశ్వర రెడ్డి,సుదర్శన రెడ్డి,భక్త శేషరెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు,రైతులు పాల్గొని ఉత్సాహంగా ఎద్దుల పందాలను తిలకించారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పుష్ప పల్లకి సేవ



మహానంది ఫిబ్రవరి 27 పల్లె వెలుగు :- కళ్యాణోత్సవం అనంతరం మహానందీశ్వరుని దంపతులు గురువారం రాత్రి పుష్పపల్లకిలో విహరించారు.ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండి తుల రవిశంకర్ అవధాని,రుత్వికులు స్వామివారి దంపతులను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేకంగా తయారు చేయించిన పుష్పల్లకిలో కొలువు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి గ్రామోత్సవం వైభవంగా జరిగింది.చిన్నారుల సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.









## వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవంలో

### ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,,,





నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 27 మహాశివరాత్రి సందర్భంగా నందవరం మండలం గురజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో దర్శించుకుని హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పూలతో అందగా ముస్తాబు చేసిన రథంలో రామలింగేశ్వర స్వామిని ప్రతిషి'ంచి ఊరేగించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలింగేశ్వరుడి క ృపతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ శాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్ని వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, సీఐ మధుసూదన్ , ఎస్సై శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ రాముడు, కానిస్టేబుల్స్ ఈరన్న, వీరేష్, హనుమంతు, దాస్ , మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్, క్లస్టర్ ఇంచార్జి కాసింవళి, రైస్ మిల్ నారాయణరెడ్డి, సోమల గూడూరు వెంకటరామిరెడ్డి, శివారెడ్డి, రాయచోటే రామక ృషా?రెడ్డి, దేవాదాయ శాఖ నిర్వాహన అధికారి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు





## మహాశివరాత్రి వేళ ఓ వ్యాపారి ఇంట్లో విషాదం

### శివరాత్రి జాగరణ సందర్భంగా రామప్ప దేవాలయానికి వచ్చి దర్శనం అనంతరం వెళుతున్న క్రమంలో ప్రమాదం



మలుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 )పల్లె వెలుగు మహాశివరాత్రి వేళ ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. రామప్ప శివయ్య దర్శనానికి వెళ్ళొస్తూ రోడ్డు ప్రమాదంలో కారు వేగం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టిన ఘటనలో మంగపేట మండల కేంద్రానికి చెందిన కిరాణం వ్యాపారి బొల్లా ప్రసాద్ (45) అక్కడికక్కడే మ ృతి చెందగా కారులోని తోటి మిత్రులు సిద్దంశెట్టి శ్రీనివాస్, రామసుబ్బశర్మ, వెంకటేష్ లు గాయాలపాలయ్యారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొల్లా ప్రసాద్ తన మిత్రులతో కలిసి బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామప్పలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు చూసేందుకు వెళ్లారు. అనంతరం తిరిగి వస్తున్న క్రమంలో తాడ్వాయి సమీపంలో ఎదురుగా వస్తున్న ఇసుక లారీని తప్పించబోయి కారు వేగం అదుపుతప్పి రోడ్డు సైడు దిగి చెట్టును బలంగా ఢీ కొట్టింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ అక్కడికక్కడే మ ృతి చెందగా శ్రీనివాస్, రామసుబ్బశర్మ, వెంటేష్ లకు గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న తాడ్వాయి పోలీసులు ప్రసాద్ మ ృతదేహాన్ని, గాయపడ్డ ముగ్గురిని 108 అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మహా శివరాత్రి వేళ జరిగిన ఘోర ఘటనతో ప్రసాద్ మ ృతి చెందగా కుటుంబంలో విషాదం నెలకొంది.

## శాసనమండలి ఎన్నికల్లో కూటమి అధికార ప్రభుత్వాల అనుచరుల, అక్రమాలపై ఎలక్షన్ కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

పల్లె వెలుగు ఫిబ్రవరి, 27 శాసనమండలి ఎన్నికల్లో కూటమి అధికార ప్రభుత్వాల అనుచరుల, అక్రమాలపై ఎలక్షన్ కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు డిమాండ్ ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక గంజికుంట నాగరాజు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ప్రత్యేకించి రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో కూటమి కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, సంబంధిత బాధ్యులపై ఎలక్షన్ కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , ఏకపక్షంగా పోలింగు జరిగిన బూతుల్లో రీపోలింగ్ నిర్వహించాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.పట్టభద్రులు, ఉపాధ్యాయులు స్వేఛగా ఓటు హక్కును వినియోగించుకునే వీలు లేకుండా అధికార పార్టీ శాసన సభ్యులు, మంత్రులు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ తమ అనుచరులను అడ్డం పెట్టుకొని అనేకచోట్ల ఉపాధ్యాయులను నయానా, భయానా లొంగదీసుకునే ప్రయత్నాలు చేయడంతో పాటు వారిని అనేక బెదిరింపులకు గురి చేయటం సిగ్గుచేటు అన్నారు .అనేక చోట్ల నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ స్టేషన్‌లలోకి చొరబడి ప్రచారం చేయడమేగాకుండా ప్రత్యర్థి అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్లను బెదిరించే ప్రయత్నం చేశారని, ప్రత్యేకించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రత్యర్థి అభ్యర్థుల ఏజెంట్‌లను బెదిరించడమే కాకుండా కొన్ని బూత్‌ల నుండి బ్కెటకు గెంటేసి ఓట్లు గుద్దుకున్నారు. అనగాని సత్యప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బుద్ద వెంకన్న సహా తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులే ప్రత్యక్షంగా దగ్గరుండి దొంగ ఓట్లు గుద్దించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాల్జేశారు.

అనేకచోట్ల పోలీసు యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి నిర్వీర్యం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యక్షంగా శాసన సభ్యులే కూర్చుని దొంగ ఓట్లు వేయించారని ,అలా దొంగ ఓట్లు వేయడాన్ని ప్రశ్నించిన వారిపై మంగళగిరి, బాపట్ల, భట్టిప్రోలు, చిలకలూరిపేట మొదలగు ప్రాంతాల్లో దాడులు చేయటం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు .బెల్లంకొండలో దౌర్జన్యం చేయడమే కాకుండా ప్రత్యర్థి ఏజెంట్లపై తప్పుడు కేసులు బనాయించే ప్రయత్నాలు చేస్తున్నారని, మాచర్ల నియోజకవర్గం ప్రత్యేకించి వెల్దుర్తిలో ప్రత్యర్థులపై దౌర్జన్యం చేసి ఏజెంట్లు లేకుండా ఏకపక్షంగా ఓట్లు దొందుకున్నారన్నారు మధ్యాహ్నం నుండి ఒక పథకం ప్రకారం అధికార పార్టీ ప్రతినిధులు అనేకచోట్ల ఒక క్రమపద్ధతిలో దొంగ ఓట్ల కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వ నాయకుల అండతో స్వీకారం చుడుతూనే పిఠాపురంతో సహా అనేక నియోజకవర్గాల్లో డబ్బులు విచ్చలవిడిగా పంచారని ,మీడియాలో వీడియోలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.

స్వేఛగా ఎన్నిక జరిగితే గెలవలేమనే భయంతోనే అధికార పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని, కావున తక్షణమే కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయించి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ భారీగా ఓట్లు నమోద్కెన పోలింగ్ బూత్‌లు మరియు ఘర్షణలు జరిగిన పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ సరళిని వెబ్‌కెమెరాల ద్వారా పరిశీలించి బాధ్యులపై తగు చర్యలు చేపట్టి ప్రత్యక్షంగా బూత్‌లలో జొరబడి అక్రమాలకు సారధ్యం వహించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకొని రాజ్యాంగాన్ని హక్కులను ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు

# స్వామి అమ్మవార్ల రథోత్సవం









శ్రీశైలం ఫిబ్రవరి 27 పల్లె వెలుగు )(27.02.2025) సాయంకాలం స్వామిఅమ్మవార్ల రథోత్సవం జరిపించబడుతుంది. రథోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగహెూమం, రథాంగబలి కార్యక్రమాలు నిర్వహించనున్నది. రథాంగబలిలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నంరాశి) సాత్వికబలిగా సమర్పించడం జరుగుతుంది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లను రథంపైకి వేంచేబు చేయించి రథోత్సవం జరిపించబడుతుంది. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. రథోత్సవాన్ని పురస్కరించుకొని బంతి, చామంతి, గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని, గ్లాడియోలస్, కార్నియా, ఆస్టర్స్, మొదలైన 11 రకాల పుష్పాలతో రథాన్ని అలంకరించడం జరుగుతుంది.







# తెప్పోత్సవం

**శ్రీశైలం ఫిబ్రవరి 27 పల్లె వెలుగు** )మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని (27.02.2025) రాత్రి 8.00గం.లకు శ్రీస్వామిఅమ్మవార్లకు తెప్పోత్సవం నిర్వహించబడనున్నది. ఆలయ పుష్కరిణి వద్ద ఈ తెప్పోత్సవ కార్యక్రమం జరిపించబడనున్నది. ఈ తెప్పోత్సవ కార్యక్రమంలో ముందుగా ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారపూజలు నిర్వహించ బడుతాయి. తరువాత ఉత్సవమూర్తులను ఆలయరాజగోపురం నుండి పుష్పాలంకృత పల్లకీలో ఊరేగింపుగా తోడ్కొని వచ్చి పుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలను నిర్వహించబడుతాయి. తరువాత మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఎంతో శాస్త్రోక్తంగా ఈ తెప్పోత్సవం నిర్వహించబడుతుంది. కాగా వివిధ రకాల పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణతో, విద్యుత్ దీపాలంకరణతో ఈ తెప్ప ఎంతో కళాత్మకంగా రూపొందించబడింది. తెప్ప అలంకరణకుగాను ఎరుపుబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, గులాబీలు, కనకాంబరం, ఆస్టర్, జబ్రా, గ్లాడియోలస్, ఆర్కిడ్స్, మొదలైన పుష్పాలను వినియోగించడం జరుగుతుంది.. తెప్పోత్సవాన్ని దర్శించుకోవడం వలన శ్రేయస్సు కలుగుతుంది. శత్రుబాధలు తొలగిపోతాయి. కోర్కెలు నెరవేరుతాయి. ముఖ్యంగా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయి.







## మహిళపై కొడవలితో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్.

**కేసముద్రం, ఫిబ్రవరి 27 పల్లె వెలుగు** బుధవారం మధ్యాహ్నం కోమటిపల్లి గ్రామ శివారు మూలస్థంభం తండాకు చెందిన నునావత్ రాజి(43) ని తన మరిది నునావత్ రమేష్(35) ఇంటి స్థలం విషయంలో గొడవపడి తనపై కొడవలితో దాడి చేయగా రాజి యొక్క తలకు, కుడి చేతికి, వీపు మీద రక్త గాయాలు కావడంతో, రాజి భర్త ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రమేష్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు....

### . నాగల్ గిద్ద మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు ఉపాధ్యాయులు దృశ్యం...



**నాగల్ గిద్ద పల్లె వెలుగు ఫిబ్రవరి 27:** నాగల్ గిద్ద పట్టభద్రుల .ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల ఎన్నికలు గురువారం నాగలిగిద్ద మండల కేంద్రంలో గల జడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయులు ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసింది ఈ సందరరేగా. మండలంలో 252 మంది పట్టబద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా 175 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో పోలింగ్ శాతం 69 శాతం నమోదయిందని అధికారులు తెలిపారు. ఉపాధ్యాయుల ఓట్లు 10 ఉండగా 10 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు కాగా ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

## ఆడపిల్ల అనగానే చిన్న చూపు చూడకుండా మగ పిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇవ్వాని ఇంచార్జ్ అదనపు ఎస్పీ: లిఉమామహేశ్వరరావు







### - "లింగ వివక్షత లేని సమాజం కోసం పోస్టర్స్ విడుదల
### - లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన

**పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి** వనపర్తి జిల్లా ఫిబ్రవరి 27: సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న బాలికల శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గరస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిని పటిష'ంగా అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వనపర్తి డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనమంలో బేటి బచావో- బేటి పడావో పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా జిల్లాలోని ఆశా వర్కర్స్, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ కు

మహిళ శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రంజిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్స్, ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారి ఆధ్వర్యంలో గరస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని దానిని పెంచే విధంగా ప్రతి ఒక్కరూ అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. అదే విధంగా జిల్లాలో కూడా 1000 మంది బాలులకు 888 మంది మాత్రమే బాలికల శాతం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈనిష్పత్తి ఇదే విధంగా కొనసాగినట్లయితే భవిష్యత్లో బాలికల సంఖ్య పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో కొంత మంది ఆర్ఎంపి వైద్యులు, స్కానింగ్ సెంటర్లు గరస్థ శిశు నిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్లని నిర్ధారించడంతో తల్లిదండ్రులు భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం 1994లో గరస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి పి ఎన్ డిటి యాక్ట్ 94) తీసుకొచ్చిందన్నారు. దీనిని పటిష'ంగా అమలు చేయడంలో వైద్యులు, పోలీసులు, న్యాయవాదుల పాత్ర కీలకమైనది పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి వైద్యులపై, స్కానింగ్ సెంటర్లపై సరైన నిఘా లేకపో వడం వల్లే విచ్చలవిడిగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ బాలికల నిష్పత్తి పడిపోవడానికి కారణం అయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరమాల మాట్లాడుతూ... లింగ నిర్ధారణ వల్ల కలిగే సామాజిక ఆర్థిక ఆరోగ్యపరమైన నష్టాల గురించి చెబుతూ అనేకసార్లు గరరే ధరించడం, అబార్షన్ చేయించుకోవడం వల్ల స్త్రీ ఆరోగ్యం నష్టపోతుంది. సమాజంలో స్త్రీల జనాభ తగ్గడం లైంగిక సంబంధ నేరాల పెరుగుదలకు స్త్రీలపై హింస పెరుగుదలకు కారణం అవుతుంది. గరరే కొనసాగించడం తల్లి శారీరకలేదా మానసిక ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే అవకాశం ఉంటుంది. అబార్షన్ అనేది ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రభుత్వ అనుమతించిన ఆసుపత్రిలో లేదా క్లినిక్కో మాత్రమే అబార్షన్ చేయవచ్చు. అర్హత ఉన్న డాక్టర్ మాత్రమే అబార్షన్ చేయవచ్చు. మంత్రసానులో నర్సులు, నకిలీ డాక్టర్లు, అబార్షన్ చేయడం నేరంమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా, డి సి పియు, వారి సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, కె సుధారాణి, షీ టీమ్ ఎస్సై, అంజద్, సూపర్డెంట్ అరుంధతి, సిడిపిఓస్, లక్ష్మమ్మ, బాలేశ్వరి, హాజీరా, డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరిమళ, సిహెచ్ఓ, జ్యోతి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, భాస్కర్, జెండర్ స్పెషలిస్ట్, శ్రీ వాణి, సలోమి, డిసిపిఓ రాంబాబు, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్, శిరీష, షీ టీం, సిబ్బంది, శ్రీనివాస్, భరోసా సిబ్బంది,జిల్లా అంగన్వాడి సూపర్వైజర్, ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి....



**పల్లె వెలుగు నాగల్ గిద్ద మండల్ ఫిబ్రవరి 27 :** నాగల్ గిద్ద మండల కేంద్రంలో శివాలయాని అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం స్థానిక శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందరరేగా ఆలయ ప్రాంగణంలో మంటపనిర్మాణానికి కృషి చేస్తానన్నారు అనంతరం పండరిపూర్ అంబదాస్ మహారాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఆయన వెంట పల్లూరు కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పాటిల్ పి ఏసి ఎస్ చైర్మన్ శ్రీకాంత్ తాజా మాజీ సర్పంచులు గుండె రావు పాటిల్ అనిల్ పాటిల్ తాజా మాజీ ఎంపీటీసీ పండరీనాథ్ మనవరావ్ పాటిల్ సంజీవరావు పాటిల్ నారాయణ జాదవ్ నాగల్ గిద్ద మండలం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం తొలం బంగారు ఎప్పుడిస్తున్నారు

### -బసిరెడ్డి సంతోష్ రెడ్డి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దేవరకద్ర










**పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి** ఆడబిడ్డలు తొలం బంగారు ఆశతో ఎదురు చూస్తున్న ఆడబిడ్డలు తొలం బంగారు ఎప్పుడిస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గం కల్యాణ లక్ష్మి లబ్ది దారులకు తెలియజేయాలి. దేవరకద్ర శాసన సభ్యులు పత్రిక పరంగా వివరణ ఇవ్వాలి. ప్రతి మండలంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి చేస్తున్నారు. కానీ మీరు ఇస్తామన్నా బంగారు గురించి మాట్లాడటం లేదు. కొత్త పండుగ వచ్చేస్తుంది. అల్లుడు పాతగా అయిపోయిండు ఇవ్వమని లొల్లి మామ దగ్గర లొల్లి జేస్తుండు. ఇంతకుయిస్తారా లేదా వస్తాయా లేదా దేవరకద్ర నియోజకవర్గం లో మహాలక్ష్మి పథకం కళ్యాణ లక్ష్మి లో భాగంగా నియోజకవర్గం లో దాదాపు 1000మందికి వివాహాలు జరిగాయి. ప్రభుత్వం ఏర్పడినప్పుడు తులం బంగారు 57000...నుండి 63000 కుటుంబ పెద్దగా వివాహ వేడుకల్లో మమ్మల్ని దీవించిన మీరు బంగారు విషయంలో ఎం మాట్లాడుతలేరు. ఇప్పటికీ ఒక లక్ష కుదగ్గరకు వచ్చింది. వచ్చే ఉగాది నాడు కొత్త పెళ్ళైన వారు వారి కుటుంబసభ్యులకు దమజ్ఞ పూర్ లో సమావేశం ఏర్పాటు చేసి తొలం బంగారు ఇచ్చే కార్యక్రమం చేయాలనీ కోరుతున్నామని వారు అన్నారు. లేని పక్షంలో మేమే దేవరకద్ర నియోజకవర్గములో లబ్దిదారులకు తొలం బంగారు ఇచ్చే వరకు నియోజకవర్గకేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని కూడా తెలియజేస్తున్నామని వారు హెచ్చరించారు.

## శ్రీశైలం, నాగార్జున సాగర్ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి:

శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోని నీటిని ఉభయ తెలుగు రాష్ట్రాలు సమర్థవంతంగా వినియోగించు కోవాలని కృషా? నదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర?యించారు. త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పంటల సాగును ద ృష్టిలో ఉంచుకుని నీటిని వినియోగించుకోవాలని చైర్మన్ అతుల్ జైన్ నేత ృత్వంలోని బోర్డు నిర?యించింది. ఈ బోర్డు సమావేశం హైదరాబాద్లోని జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇతర ఇంజినీర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లో నీటి వినియోగంపై ఈ సమావేశంలో చర్చించారు.

## పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి



**కరీంనగర్ పల్లె వెలుగు ఫిబ్రవరి 27** తన ఓటు హక్కును వినియోగించుకున్న ట్రస్మా బలపరిచిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కరీంనగర్లోని సెయింట్ జాన్స్ హై స్కూల్ లో తన పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



## విధి నిర్వహణలో మానవత్వం ఒకవైపు, కర్తవ్యం ఒకవై పు,





రామప్ప మహాశివరాత్రి వేడుకల్లో, విధులు నిర్వహించిన పసర పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ వాసవి ని అభినందించిన పసర %ూ ×% కమలాకర్ గారు వ ృత్తంలో ఉన్న మహిళా కానిస్టేబుల్ చంటి పాపతో వాసవి మహాశివరాత్రి వేడుకలకు బందోబస్తుకు వెళ్లిన , వాసవి నంది విగ్రహం వద్ద విధులు నిర్వహిస్తుండగా, అక్కడ భక్తులు తాకిడి ఎక్కువగా ఉండటంతో , ఒక మహిళ 1 సం ము, వయసు ఉన్న పాపను, దర్శనానికి తీసుకొని రాగా , అక్కడ ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో, పాప ఊపిరి ఆడక ఇబ్బంది పడుతుండటంతో, అక్కడ విధిని నిర్వహిస్తున్న వాసవి మహిళా కానిస్టేబుల్, తల్లి దగ్గర నుండి పాపను తీసుకుని, ఆమెను దర్శనానికి పంపించి, తిరిగి వచ్చేవరకు, ఒకవైపు పాపని ఎత్తుకొని , మరోవైపు , విధులు నిర్వహిస్తూ, మానవత్వం చూపిన, ఆ మహిళా కానిస్టేబుల్ వాసవి గారిని, భక్తులు, మరియు అక్కడ విధుల్లో ఉన్న పసర %ూ ×% కమలాకర్ గారు, మరియు సిబ్బంది అభినందించారు,

## లక్ష మంది పైచిలుకు భక్తులకు పాలు, పండ్లు మరియు మంచినీరు పంపిణి

### సోలిస్ కంటి ఆసుపత్రి, చైర్మన్ రామాంజనేయులు, మాజీ కార్పొరేటర్ కొత్త రామ రావు



**కీసర పల్లె వెలుగు ఫిబ్రవరి :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా సోలిస్ కంటి ఆసుపత్రి మరియు వారి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో కీసరగుట్ట పైన లక్ష మంది పైచిలుకు భక్తులకు పాలు, పండ్లు మరియు మంచినీరు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోలిస్ కంటి ఆసుపత్రి చైర్మన్ రామాంజనేయులు, మాజీ కార్పొరేటర్ కొత్త రామ రావు, సోలిస్ డైరెక్టర్స్ తులసి రామ్, మహేష్, హెల్త్ అడ్డా హాస్పిటల్ చైర్మన్ డా.కోటేశ్వర్ రావు మరియు సోలిస్ %డ% హెల్త్ అడ్డా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రమాదం జరుగుతే బాధ్యతా ఎవరిది...?



### అధికారుల నిర్లక్ష్యం ప్రధాన రహదారి లో ఇసుక, మట్టి, కుప్పలు తెప్పలుగా ఉంది.. అధికారులు చర్యలు తీసుకోవాలని.. కీసర స్థానిక ప్రజల ఆవేదనా

**కీసర పల్లె వెలుగు ఫిబ్రవరి 27:** కీసర ప్రధాన రహదారి లో నితిన్ హాస్పిటల్ ఎదురుగా గత వారం కింద రోడ్ పైన ఉన్న ఇసుక, మట్టి ని శుభ్రం చేసి పక్కనే ఇళ్ల ముందు దుకాణాల ముందు కుప్పలుగా పోసి అలాగే వదిలేశారు దాని వల్ల వచ్చే దుమ్ము మరియు వాహన దారులకు ప్రమాదకరంగా మరియు ఇబ్బందిగా ఉంది ఇదే విషయం మన కీసర మున్సిపల్ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. కానీ వాళ్ళు ఇది మేము చేసింది కాదు ఆర్,బి వాళ్ళు చేశారు వాళ్ళే మట్టి కుప్పలు తీస్తారు అనడంతో ఇన్ని రోజులు వేచి చూసిన ఇంకా అలాగే ఉన్నాయి కాబట్టి సంబంధిత ఆర్ , బి సిబ్బంది మరియు అధికారులు ఈ మట్టి కుప్పలు తొలగించగలరు కొన్ని రోజులలో శివరాత్రి కి చాలా వాహనాలు వెళ్ళే ప్రధాన రహదారి కావున ఎలాంటి ప్రమాదాలు జరగక ముందు తక్షణమే చర్యలు తీసుకోవాలని కీసర గ్రామ ప్రజలు మనవి.







## ఇనాయా ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.. ఎమ్మెల్యే బండారి




**కాప్రా పల్లె వెలుగు ఫిబ్రవరి 27:** ఇనాయ ఎద్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

గురువారం మౌలాలి లోని కలర్ ఫంక్షన్ హాల్ లో పేద ముస్లిం వికలాంగులకు మరియు వితంతులకు రంజాన్ మాసం సందర్భంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దిన్ ,సయ్యద్ అభిబ్ , సయ్యద్ అఫ్జర్ ,మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కు సొంత ఇంటి కల




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 27:** నిరుపేదల కు సొంత ఇంటి కల నిజం చేసే దిశగా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా చేసే టీజీఎండీసీ సబ్ స్టాప్ యాడ్ ద్వారా జరపడానికి బౌరంపేట నందు సర్వేనెంబర్ 166 లోని సుమారు 13 ఎకరాల స్థలాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమిషనర్ శశాంక స్థలాన్ని గురువారం గుర్తించారు. ఈ కార్యక్రమంలో గనులు భూగర్భశాఖ డైరెక్టర్ టి జి ఎం డి సి సుశీల్ కుమార్ స్థానిక రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎస్ఆర్ కాంట్రాక్టు పర్మిషన్ రద్దు చెయ్యండి

### ఏడి కి వినతిపత్రం అందజేత కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ మహబూబ్ నగర్ మైనింగ్ ఏడి కి వినతి

**పల్లెవెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి** ఎంఎస్ఆర్ కాంట్రాక్టర్ కు సర్వేనెంబర్ 161 ఇచ్చిన పర్మిషన్ రద్దు చేయండి. అడ్డాకుల మండలం వెల్టూరు స్టేజి దగ్గర వర్క్ కోసం మట్టి నింపడానికి సర్వేనెంబర్ 161 గట్టు మట్టి తవ్వుతున్నారు. 10.000 వేల గ్రవేట్ మట్టి త్రవ్వడానికి పర్మిషన్ ఇస్తే కాంట్రాక్టర్ 30 వేల పైగా మట్టి తొవ్వారు పలుగురాళ్ళు త్రవ్వి అమ్మారు మట్టితో పాటు పలుగురాళ్ల త్రవ్వినారు కార్మికులలు ఎవరు మాస్కులు ధరించలేదు.


కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS)

మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ

కార్మికులకు నీళ్లు సబ్బులు సరఫరా చేయలేదు.ఇచ్చిన పర్మిషన్ కంటే ఎక్కువ వైశాల్యంతో ఎంతో మట్టి తవ్వినారు. వాటిని కొలతలు చేసి అతని లైసెన్సు రద్దు చేయాలి. భవిష్యత్తులో ఎలాంటి అనుమతులు ఇవ్వరాదు. కార్మికుల హక్కులను ఉల్లంఘించారు. అతనిపై కేసు నమోదు చేయుటకు సిఫారసు చేయాలని కోరుతున్నాము. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కురుమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మునుగలశెట్టి బాలరాజ్ అడ్డాకల్ మండల్ అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### జైల్లో ఒంటరిగా ఉంచడంపై వల్లభనేని వంశీ కీలక వ్యాఖ్యలు

వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తనకు ఆస్తమా ఉందని, ఆరోగ్య సమస్య వస్తే ఇబ్బంది అవుతుందని, కాబట్టి జైల్లో సెల్లో తనతో పాటు మరొకరిని ఉంచాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వంశీ మూడు రోజుల కస్టడీ ముగియడంతో పోలీసులు అతనిని విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా వంశీ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, సెల్‌లో తనను ఒంటరిగా ఉంచారని కోర్టు దృష్టికి తెచ్చారు. భద్రతాపరంగా తనకు ఎలాంటి ఇబ్బంది లేదని వెల్లడించారు.అయితే, జైల్లో వంశీకి దగ్గరలో అటెండర్ సౌకర్యం కల్పించారు కదా అని న్యాయమూర్తి అడిగారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com